# తెప్పపై సుందరరాజస్వామి వారి అభయం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి తెప్పోత్సవాల్లో రెండో రోజైన మంగళవారం శ్రీసుందరరాజస్వామివారు తెప్పపై విహరించి భక్తులకు అభయమిచ్చారు. ఇందులో భాగంగా ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి, సహస్రనామార్చన, నిత్యార్చన నిర్వహించారు. మధ్యాహ్నం 3 నుండి సాయంత్రం 4.30 గంటల వరకు శ్రీసుందరరాజ స్వామివారి ముఖ మండపంలో స్వామి వారికి అభిషేకం నిర్వహించారు. సాయంత్రం 6.30 నుండి 7.15 గంటల వరకు తెప్పోత్సవం వైభవంగా జరిగింది. ఇందులో స్వామివారు మూడు చుట్లు తిరిగి భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం శ్రీసుందరరాజస్వామివారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగి భక్తులను కటాక్షించారు. తెప్పోత్సవాల్లో మూడో రోజైన బుధవారం శ్రీపద్మావతి అమ్మవారు తెప్పపై విహరించనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో గోవింద రాజన్, సూపరిండెంట్ మధు, ఆలయ అర్చకులు.బాబు స్వామి, టెంపుల్ ఇన్స్పెక్టర్లు సుభాష్, గణేష్, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.




17

సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు | తిరుపతి

బుధవారం | 19 జూన్ 2024 | పేజీలు 9


# ప్రజాసమస్యల పరిష్కారంలో భాగమే స్పందన కార్యక్రమం

### జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** ప్రజల సమస్యల పరిష్కారంలో భాగంగా స్పందన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ తెలిపారు. ఈ స్పందన కార్యక్రమంలో కలెక్టరేట్‌లో మంగళవారం నిర్వహించిన ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదికలో భాగంగా అర్జీ దారుల నుండి ఫిర్యాదులను కలెక్టర్ ఎస్.షన్మోహన్ స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు 2024 నేపథ్యంలో దాదాపుగా నాలుగు నెలలు జిల్లా యంత్రాంగం మొత్తం ఈ పనిలో నిమగ్నం కావడంతో సజావుగా ఎన్నికల ప్రక్రియ ముగిసిన అనంతరం మంగళవారం చిత్తూరు కలెక్టరేట్‌లో నూతన సమావేశపు మందిరం నందు ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు, శిక్షణ కలెక్టర్ హిమవంశీ, డిఆర్ఓ బి.పుల్లయ్య, డ్వామా పీడీ ఎన్.రాజశేఖర్ పాల్గొన్నారు.

# స్మార్ట్ సిటీ నిర్మాణాలపై దృష్టి సారించండి

### - కలెక్టర్ ప్రవీణ్ కుమార్

**తిరుపతి మున్సిపాలిటీ, మేజర్‌న్యూస్:** తిరుపతి స్మార్ట్ సిటీ ఆధ్వర్యంలో నిర్మాణంలో వున్న ప్రాజెక్టుల పూర్తి కోసం ప్రత్యేక దృష్టి సారించాలని తిరుపతి స్మార్ట్ సిటీ కార్పొరేషన్ చైర్మెన్, తిరుపతి జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ అన్నారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మంగళవారం తిరుపతి స్మార్ట్ సిటీ బోర్డ్ డైరెక్టర్ల 34వ సమావేశం తిరుపతి స్మార్ట్ సిటి చైర్మెన్, జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన జరగగా, తిరుపతి స్మార్ట్ సిటీ ఎం.డి, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అదితి సింగ్ ఐఏఎస్ ప్రాజెక్టుల వివరాలు తెలియజేయగా, స్మార్ట్ సిటీ బోర్డు డైరెక్టరులు అయిన డిల్లి నుండి సెంట్రల్ అండర్ సెక్రటరి రవి చంద్ర, తిరుపతి జిల్లా పోలీస్ ఎస్పి హర్షవర్ధన్ రాజు, తుడా వైస్ చైర్మెన్ వెంకట నారాయణలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో పాల్గొనగా, ఇండిపెండెంట్ డైరెక్టర్లుగా వున్న రామ చంద్రారెడ్డి, రమాశ్రీ పాల్గొనగా నిర్మాణంలో వున్న ప్రాజెక్టులపై చర్చించడం జరిగింది. ముఖ్యంగా ఐ ట్రీపుల్ సి నిర్మాణాలపై, సిటీ ఆఫరేషన్ సెంటర్ నిర్మాణాలు, మల్టి లెవల్ పార్కింగ్ నిర్మాణాలపై చర్చిస్తూ పనులు పూర్తి కోసం ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రభుత్వం నుండి రావల్సిన నిధులపై ప్రభుత్వానికి నివేదికలు పంపించాలని తీర్మానించడం జరిగింది. ఈ సమావేశంలో తిరుపతి స్మార్ట్ సిటి జనరల్ మేనేజర్ చంద్రమౌళి, సూపరింటెండెంట్ ఇంజనీర్ తిరుమాలిక మోహన్, మునిసిపల్ ఇంజనీర్ చంద్రశేఖర్, స్మార్ట్ సిటీ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.



# జర్నలిస్టు నుంచి ఎమ్మెల్యే దాకా..



కష్టమే ఆయన నమ్మకం

స్థానిక సమస్యలపై పూర్తి అవగాహన

ప్రజల మన్ననలతో అధికార పార్టీ వైపు

గెలుపుతో ప్రజలకు సేవ చేయాలని తపన

పూతలపట్టు కూటమి టీడీపీ ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీ మోహన్

జర్నలిస్టునుంచి ఎమ్మెల్యే స్థాయి వరకు



**పూతలపట్టు నియోజక వర్గం కూటమి టీడీపీ శాసన సభ్యులు డాక్టర్ కలికిరి మురళీ మోహన్ జర్నలిస్టు స్థాయి నుంచి ఎమ్మెల్యే స్థాయి వరకు చేరుకున్నారు. డాక్టర్ కలికిరి మురళీ మోహన్ చిత్తూరు జిల్లా పూతలపట్టు మండలం గొడుగు చింత గ్రామంలో కలికిరి ధనమ్మ, కలికిరి అన్నయ్య అనే దంపతులకు 1979 మే 4వతేది శుక్రవారం జన్మించారు. ఆయనకు భార్య కలికిరి అన్నపూర్ణ, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. డాక్టర్ కలికిరి మురళీ మోహన్ తిరుపతిలో జర్నలిజం పీజీ, కామర్స్ విభాగంలో పీజీ, పీహెచ్‌డి చదువుకున్నారు. జర్నలిస్టు వృత్తి రీత్యా తిరుపతిలో స్థిరపడ్డారు. జర్నలిస్టుగా పనిచేయడమే కాకుండా ఏపీడబ్ల్యూజే యునియన్ లీడర్‌గా, ఇండియన్ జర్నలిస్టు నేషనల్ కౌన్సిల్ మెంబరు వంటి పలురకాల పదవులు పొంది జర్నలిస్టులకు తనవంతు సేవలు అందించారు.**

**ఐరాల, మేజర్‌న్యూస్:** డాక్టర్ కలికిరి మురళీ మోహన్ విద్యార్థి దశ నుంచే ఉన్న అభిమానంతో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, దివంగత నందమూరి తారకరామారావు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నపుడు తెలుగుదేశం పార్టీ చేపట్టే ప్రతి కార్యక్రమంలో పాల్గొని తనవంతు సేవలు అందించే వారు. అలాగే నందమూరి తారక రామారావు నటించిన ప్రతి సినిమాకు సరదాగా వెళ్లి ఆనందోత్సవాలు చేసుకునే వారని తెలిసింది. నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ అంటే డాక్టర్ కలికిరి మురళీ మోహన్‌కు అపారమైన అభిమానంతో చంద్రబాబునాయుడు ఆంధ్రప్రదేశ్‌లో 14సంవత్సరాలుగా ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు టీడీపీ ప్రభుత్వం చేపట్టిన పలు కార్యక్రమాలలో పాల్గొని తనవంతు సేవలు అందించడం గమనార్హం.

డాక్టర్ కలికిరి మురళీ మోహన్ తెలుగు దేశంపార్టీ చేపట్టినకార్యక్రమాల్లో టీడీపీ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల్లో పాల్గొని తనవంతు సేవలు అందించే వారు. డాక్టర్ కలికిరి మురళీ మోహన్‌కు పూతలపట్టు నియోజకవర్గంలో ఉన్న ఐరాల, తవణంపల్లి, బంగారు పాళ్యం, యాదమరి పూతలపట్టు వంటి ఐదు మండలాల్లో బంధువర్గం బలం అధికంగా ఉంది. దీంతో డాక్టర్ కలికిరి మురళీ మోహన్ తెలుగు దేశం పార్టీ చేపట్టిన సేవాకార్యక్రమాల్లో పాల్గొని తనవంతు సేవలు అందించిన సమాచారాన్ని పూతలపట్టు నియోజకవర్గంలోని ఐరాల, తవణంపల్లి, బంగారు పాళ్యం, యాదమరి, పూతలపట్టు మండలాల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు అందురు గుర్తించి టీడీపీ మాజీ మంత్రి అమరనాథ్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది. దీంతో మాజీ మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఐదు మండలాల కన్వీనర్లు కలసి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్ళినట్లు సమాచారం. డాక్టర్ కలికిరి మురళీమోహన్ టీడీపీ చేపట్టిన సేవాకార్యక్రమాలల్లో పాల్గొని తనవంతు అందించిన సేవలు, అభిమనాన్ని గుర్తించిన తెలుగు దేశంపార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు 2023 జూన్9 వతేది నుంచి పూతలపట్టు అసెంబ్లీ నియోజక వర్గానికి తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జిగా డాక్టర్ కలికిరి మురళీ మోహన్‌ను

మిగతా 2లో



# జర్నలిస్టు నుంచి ఎంఎల్ఏ దాకా

(మొదటిపేజీ తరువాయి)

నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు అదేశాలమేరకు 2023 జూన్ 12వ తేది నుంచి పూతలపట్టు నియోజకవర్గంలోని ఐరాల, పూతలపట్టు, యాదమరి, బంగారుపాళ్యం వంటి ఐదు మండలాల్లో రాత్రి పగలు తేడా లేకుండా ఎండనక, వడగాలులు, వానను సైతం లెక్కచేయకుండా ఇంటి డాక్టర్ కలికిరి మురళీ మోహన్ పర్యటించి ఇంటింటికి తెలుగు దేశం పార్టీ, బాబు షూరిటీ భవిషత్ గ్యారంటీ, 1995 సంవత్సరం నుంచి తెలుగుదేశం పార్టీప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు గుర్తు చేశారు. తెలుదేశం పార్టీకి ఓట్లు వేసి నారా చంద్రబాబు నాయుడును రాష్ట్ర ముఖ్యమంత్రిగా అశీర్వదిస్తే మెగా డిఎస్సీ ఫైళ్ళుపై మొట్ట మొదటి సంతకం, వృద్ధాప్య పెన్షన్ రూ.4వేలు, దివ్యాంగులకు పెన్షన్ రూ.6వేలు, 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకి రూ.1500లు, ఆర్టీసీ బస్సులో ప్రతి మహిళకు ఉచిత ప్రయాణం, యువతలకు 20 లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగులకు నెలకు రూ.3వేలు నిరుద్యోగ



భృతి, తల్లి వందనం పథకం ద్వారా ఏంత మంది అడబిడ్డలున్నా ఒక్కబిడ్డకి రూ.15వేలు, ప్రతి కుటుంబానికి 3 గ్యాస్ సిలెండర్లు ఉచితం, ప్రతి రైతుకు ఏడాదికి రూ.20వేలు పెట్టుబడి, వాలంటీరికి రూ.10 వేలు గౌరవ వేతనం, ఉచిత ఇసుక, పేదల ఆకలి తీర్చే అన్నక్యాంటీన్లు ఏర్పాటు, భూహక్కు చట్టం రద్దు, ప్రతి ఇంటికి ఉచిత కొళాయి కనెక్షన్ ఇచ్చి స్వచ్ఛమైన తాగు నీరు సరఫరా, బిసి చట్టం రద్దు, పూర్ టు రీచ్ ద్వారా ప్రతి పేదవాడికి సంపన్నుడు చేయడం లక్ష్యం, చేనేత కార్మికులుకు మగ్గం ఉంటే 200 మర మగ్గాలు ఉంటే 500యూనిట్లు ఉచిత విద్యుత్ సరఫరా, విద్యుత్ చార్జీలు పెరగవు, బిసిలకు 50 సంవత్సరాలకు పెన్షన్ వస్తుంది. ప్రతి పేదవాడికి రెండు సెంట్లు ఇంటి స్థలం వస్తుంది. ప్రతి పేదవాడికి నాణ్యమైన మెటీరియల్‌తో ఇల్లు నిర్మాణం, పెళ్లికానుక ద్వారా ఒక లక్ష రూపాయలు, విదేశీ విద్య మళ్ళీ వస్తుంది,పండుగ కానుకలు మళ్ళీ వస్తుంది అని ప్రతి ఒక్కరికి తెలియజేసి ప్రచారం చేశారు. అదేవిధంగా ప్రతి గ్రామంలో ఉన్న సమస్యలను తెలుసుకొని ఒక డైరీ లో నమోదు చేసుకున్నారు. తెలుగు దేశం పార్టి ప్రభుత్వం అధికారంలోకి వస్తానే మాజీ మంత్రి అమర్‌నాథ్ రెడ్డి ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసికెళ్లి రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలు మేరకు మాజీ మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి పర్యవేక్షణలో నియోజకవర్గం తెలుగుదేశం పార్టీనాయకుల సలహాలు సూచనలు మేరకు సమస్యలు పరిష్కరించి చిత్తూరు ఉమ్మడి జిల్లాలోనే పూతలపట్టు నియోజక వర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా అభివృద్ధి



చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో పూతలపట్టు నియోజకవర్గం ప్రజలు తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓట్లు వేసి సుమారు 15 వేల ఓట్లు మెజార్టీతో డాక్టర్ కలికిరి మురళీ మోహన్ ఎమ్మెల్యేగా గెలిపించారు. తన మీద నమ్మకం ఉంచి ఎమ్మెల్యేగా గెలిపించిన పూతలపట్టు నియోజకవర్గం ప్రజలకు కృతజ్ఞతలు ప్రజలకు అందుబాటులో ఉండి అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పూతలపట్టు నియోజక వర్గం కూటమి టీడీపీ ఎమ్మెల్యే డాక్టర్ మురళీ మోహన్ స్పష్టం చేశారు.



# స్వర్ణకారుల కమ్యూనిటీ హాలకు స్థలం కేటాయించాలి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జిల్లాలోని స్వర్ణకారుల కమ్యూనిటీ హాలు నిర్మాణానికి స్థలం కేటాయించి నిర్మాణానికి అవసమైన నిధులు విడుదల చేసి ఆదుకోవాలని నగర స్వర్ణకార సంఘం అధ్యక్షులు మైలాపూర్ కార్తీక్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్‌ను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలసి ఇటీవల జరిగిన ఎన్నికలలో బీసీల అందరిని ఏకతాటిపై తీసుకువచ్చి కూటమి విజయానికి కృషి చేసిన నరసింహ యాదవ్ ను స్వర్ణకారుల సంఘం ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. అలాగే ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ సంఘం మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎంజీఆర్ విశ్వకర్మ సన్మానించి మరెన్నో ఉన్నత పదవులు అలంకరించాలని కొనియాడారు. 50 సంవత్సరాలు దాటిన స్వర్ణకార సంఘం కార్మికులకు పెన్షన్ అర్హత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. గతంలో స్వర్ణకారులకు టిటిడి ద్వారా మంగళ సూత్రాలు చేయడానికి హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన హామీలని ఒకటి కూడా నెరవేరలేదని, ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో తమకు న్యాయం చేయాలని కోరారు. స్వర్ణకారుల సమస్యలన్నీ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి తగు న్యాయం చేస్తానని నరసింహ యాదవ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కార్యాలయం కార్యదర్శి చేజర్లమనోహరాచారి, సంఘం ప్రధానకార్యదర్శి శివకుమార్ ఆచారి, నాయకులు వెంకటేశ్ ఆచారి, బాబుఆచారి, వాసుఆచారి, కిరణ్ ఆచారి, షణ్ముగంఆచారి స్వర్ణకారుల కమిటిసభ్యులు పాల్గొన్నారు.



# వైభవంగా కొల్లాపూరమ్మ జాతర

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ బీసీ కాలనీ వద్ద వెలసిన కొల్లాపూరమ్మ జాతర సందర్భంగా మంగళవారం ఆలయం వద్ద అభిషేక ప్రత్యేక పూజలు నిర్వహించి, గేరిగ పురవీధుల్లో ఊరేగించారు. మహిళలు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి పొంగళ్ళు పెట్టి నైవేద్యం సమర్పించి ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించి, ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు చేశారు. ఆలయం చుట్టూ విద్యుత్ దీపాలతో నేర్పిస్తారు. సాయంత్రం నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించి, సాంస్కృతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువకులు మహిళలు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# దడపుట్టిస్తున్న ఎస్ఐ శ్రీకాంత్ దాడులు

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** నాయుడుపేట – పూతలపట్టు జాతీయ రహదారిపై ఎస్ఐ శ్రీకాంత్ దాడులు వాహనదారులకు దడపుట్టిస్తున్నాయి. జిల్లా పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశానుసారం జరుగుతున్న ఈ దాడుల వల్ల రోడ్డు ప్రమాదాలు అనూహ్యంగా తగ్గిపోవడంతో పోలీసుల దాడులకు విశేష స్పందన లభిస్తోంది.రహదారిపై ప్రయాణించే ఆటోలు, మోటారు సైకిళ్లు, ట్రాక్టర్లను ఎస్ఐ శ్రీకాంత్ బృందం ఆపి తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ప్రతి వాహనానికి వాహనాలను తనిఖీ చేస్తున్నారు. ఈ క్రమంలో ప్రతి వాహనానికి ఆర్‌సి, పొల్యూషన్, ఇన్సూరెన్స్, ఎఫ్‌సి వంటి రికార్డులను పరశీలించి వాహనదారులకు సంబంధించిన డ్రైవింగ్ లైసెన్సులు, బ్యాడ్జీలు తనిఖీ చేస్తున్నారు. వీటిలో ఏది లేకున్నా జరిమానా విధిస్తున్నారు. ఒక్కో సందర్భంలో వాహనాన్ని స్వాధీనం చేసుకొని వాహనదారులపై కేసులు పెట్టడం వంటి కఠిన చర్యలు తీసుకుంటున్నారు. అంతేకాకుండా ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసేడానికి కూడా సాహసిస్తున్నారు. పోలీసులు అధికారులు చేవడుతున్న చర్యల వల్ల అన్ని రకాల వాహనదారులలో వాహనాలు నడిపేందుకు భయపడుతున్నారు.



# విద్యార్థులకు బంగారం భవిష్యత్తు అందించడమే నా లక్ష్యం

### గత ఎన్నికల్లో ఉపాధ్యాయుల పాత్ర మరువలేనిది- ఎమ్మెల్యే పులివర్తి నాని

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** విద్యార్థులకు బంగారు భవిష్యత్తు అందించడమే నా ముందున్న లక్ష్యమని ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. మంగళవారం పాకాలలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు బుక్స్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ ప్రయివేట్ పాఠశాలకు ధీటుగా ప్రభుత్వం బడులు ఉన్నాయని తల్లిదండ్రులు సహకరించి ప్రభుత్వ బడుల్లో పిల్లలకు చేర్పించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల కోసం అనేక కార్యక్రమాలను చేపడుతుందని పేర్కొన్నారు. గత ఎన్నికల్లో ఉపాధ్యాయుల తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టారని, వారి కృషి మరువలేనిదని కొనియాడారు. ఎప్పుడు ఏ సమస్య తలెత్తినా పులివర్తి కుటుంబం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే బృహత్తరమైన కార్యక్రమం ఉపాధ్యాయుల చేతులలో ఉందని స్పష్టం చేశారు. అనంతరం 10వ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎమ్మెల్యే పులివర్తి నాని అభినందించారు. స్కూలు విద్యార్థిని, విద్యార్థులకు స్కూల్ బ్యాగ్, పాఠ్యపుస్తకాలు, స్కూల్ యూనిఫామ్ కలిగిన కిట్టును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



# తిరుపతికి చేరుకున్న యువత పాదయాత్ర

### స్వాగతం పలికి సత్కరించిన టీఎన్ఎస్ఎఫ్ విద్యార్థులు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**

ప్రతిపక్షంలో ఉన్న నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని తెలుగు దేశంపార్టీకి విధేయులు గజేంద్ర, గణపతి, ఎల్లప్ప కుప్పం నుంచి చేపట్టిన పాదయాత్ర మంగళవారం తిరుపతికి చేరుకుంది. అలిపిరి పాదాల మండపం వద్ద టిఎన్ఎస్ఎఫ్ నాయకులు ఆర్కే నాయుడు ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. వారు మాట్లాడుతూ నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని శ్రీవారిని వేడుకున్నట్లు పాదయాత్ర చేపట్టిన తెలుగుదేశం పార్టీ విధేయులు గణపతి, గజేంద్ర, ఎల్లప్ప తెలిపారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, ప్రజలు సమస్యలు పరిష్కరించాలన్న, విద్యార్థులకు నిరుద్యోగులకు ఉపాధి అవకాశం కల్పించాలన్న నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే బాగుపడుతుందని ఉద్దేశంతో పాదయాత్ర చేపట్టామన్నారు. శ్రీవారి ఆశీస్సులతో ప్రజల దీవెనలతో చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యారని, దీంతో శ్రీవారికి మొక్కులు చెల్లించుకునేందుకు 14వ తేదీ కుప్పం నుంచి పాదయాత్రగా బయలుదేరి శ్రీవారి చెంతకు చేరుకున్నామన్నారు. వెంకటేశ్వర విశ్వవిద్యాలయం విద్యార్థులు తమకు స్వాగతం పలకడం అభినందనీయం మని కొనియాడారు. రాష్ట్రంలో మీలాంటి కార్యకర్తలు ఉండడం వల్లే నేడు రాష్ట్రంలో తెలుగు దేశంపార్టీ మళ్లీ అధికారంలోకి వచ్చిందని టిఎన్ఎస్ఎఫ్ నాయకులు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. అనంతరం కాలినడకన మొక్కులు చెల్లించుకునేందుకు వారు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ ఆర్‌కె. నాయుడు, ఏఐఎస్ఎఫ్ చిన్న, బిసన్న, శ్రీరామ్, రామాంజిని, బషీర్, సురేష్ నాయక్, లక్ష్మన్న, మల్లి, రంగన్న పాల్గొన్నారు.



## గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ప్రత్యేక పూజలు



**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో వెలసిన గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ఆలయంలో మంగళవారం ఉదయం అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద మహిళలు భక్తిశ్రద్ధలతో పొంగళ్ళు పెట్టి నైవేద్యం సమర్పించి, రాహుకాలం పూజలు కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కొప్పేటి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామికి ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మేజర్ పంచాయతీ పుష్కరిణి సమీపంలో ఉన్న కుమారగిరిపై వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయంలో మంగళవారం ఉదయం ఆలయంలో అభిషేక ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కేశవ రెడ్డి, కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేని కలిసిన మణికంఠ



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట నియోజకవర్గ శాసన సభ్యురాలు డాక్టర్ నెలవల విజయ్‌శ్రీని మండలంలోని బంగారమ్మపేట గ్రామ పంచాయతీకి చెందిన తెలుగుదేశం పార్టీ యువ నాయకులు గుండుబోయిన మణికంఠ నాయుడు పేటలోని వారి నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవలవెలువడిన ఫలితాలలో అత్యధిక మెజారిటీతో సూళ్లూరుపేట నియోజకవర్గం ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా గెలుపొందిన డాక్టర్ నెలవల విజయ్‌శ్రీకి వారు హార్దిక శుభాకాంక్షలు తెలియచేసారు.

## 24 నుంచి ఏపీఆర్ సెట్ ఇంటర్వ్యూలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోని యూనివర్సిటీల్లో పీహెచ్.డీ ప్రవేశానికి చేపట్టిన ఏపీఆర్ సెట్ 2023-24 ఇంటర్వ్యూలు ఈనెల 24తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. ఇందుకు సంబంధించిన వివరాలను ఏపీఆర్ సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ బి.దేవప్రసాద రాజు వెల్లడించారు. 24 నుంచి 28వ వరకు ఇంటర్వ్యూలు జరుగుతాయ న్నారు. ఇంటర్వ్యూలకు సంబంధించి రాష్ట్రంలో ఎంపిక చేసిన 12యూనివర్సిటీల్లో ఇంటర్వ్యూల ప్రక్రియ కొనసాగుతుందన్నారు. పీహెచ్.డీలో ప్రవేశానికి 10 వేల మంది దరఖాస్తు చేయగా, వీరిలో 4, 352 మంది ఉత్తీర్ణత పొంది ఇంటర్వ్యూలకు హాజరు కానున్నారు. ఆయా యూనివర్సిటీల్లోని సంబంధిత డిపార్ట్మెంట్లలో ఇంటర్వ్యూ చేపడతారు. సమగ్ర వివరాలు కోసం. https://cets.apsche.ap.gov.inచూడచ్చని ప్రొఫెసర్ బి.దేవప్రసాద్ రాజు తెలిపారు.

## తక్కువ ధరలకే నాణ్యమైన మద్యం అందించాలి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** గత వైసీపీ ప్రభుత్వంలో నాసిరకం మద్యం అమ్మి దోచుకొని, యువత ప్రాణాలను బలి చేశారని, ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో నాణ్యమైన మద్యం తక్కువ ధరలకు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలి ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్రకు తిరుపతికి చెందిన టిడిపి నేతలు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం విజయవాడ మంత్రి నివాసంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ బి.ఎల్ సంజయ్, అధికార ప్రతినిధి ఉట్ల సురేంద్ర నాయుడు, గుణశేఖర్ నాయుడు ఎక్సైజ్, మైనింగ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్రను మర్యాదపూర్వకంగా కలిసి శాలువుతో సత్కరించి శ్రీవారి ప్రసాదాలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మనీ నాయుడు, కందేరి వెంకటేష్ నాయుడు, సుబ్రహ్మణ్యం రెడ్డి, ధనుంజయ్ ఉన్నారు.

## శివసాయి యోగ సెంటర్‌లో యోగాదినోత్సవం ఏర్పాట్లు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీకాళహస్తి పట్టణం శివసాయి యోగ సెంటర్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఏర్పాట్లు నిర్వహిస్తున్నారు. యోగ సెంటర్‌లో నిర్వహించే యోగ అభ్యాసాలపై ఇప్పటి నుంచే ప్రత్యేక యోగాసనాల వేస్తూ యోగాసనాల వల్ల జరిగే ఉపయోగాలను యోగ అభ్యాసకులకు అవగాహన కల్పిస్తున్నారు. శివసాయియోగ సెంటర్ అధినేత అయిలం సుజాత మాట్లాడుతూ తనకు యోగ అభ్యాసకురాలుగా అనేక పురస్కారాలు అనేక అవార్డులు పొందాలని తణుకు యోగారాణి అవార్డు కూడా ఉందని తెలియజేశారు. తన యోగ సెంటర్‌కు చెందిన హర్ష వర్ధన్ అనే అభ్యాసకుడు అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకల్లో భాగంగా ఈనెల 16వ తేదీన చెన్నైలో జరిగిన గాంధీ ఫౌండేషన్ నందు యోగ పోటీలలో రాజక పోతన్ ఆసనంలో ఐదు నిమిషాలు ప్రతిభ కనబరిచి ఓల్డ్‌బుక్‌ఆఫ్ రికార్డ్ సాధించి మెడల్ సాధిం చారని తెలియజేశారు. హర్ష కార్తిక్ ఓల్డ్ బుక్ అఫ్ రికాడ్ గ్రహీత మాట్లాడుతూ తను ఎనిమిదో తరగతి చదువుతున్నప్పుడు ఈ యోగపై ఆసక్తి కలిగిందన్నారు. యోగ అభ్యాసం చేయడం వల్ల ఆలోచన శక్తి పెరిగి ఎటువంటి అనారోగ్యాలు లేకుండా ఉండవచ్చని తెలియజేశాడు.

# పానగల్ గంగమ్మకు ప్రత్యేక పూజలు

### పానగల్ గంగమ్మ జాతర కమిటీ



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం పానగల్ గంగమ్మ ఆలయంలో జాతర వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించే గంగమ్మ జాతర వేడుకలు నేటినుంచి ప్రారంభమయ్యాయి, భక్తులు నేటి నుంచే అమ్మవారి మొక్కలు తీర్చుకుంటున్నారు, మొక్కలు తీర్చుకునే భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు నిమ్మకాయ, పసుపుదారం, పసుపు, కుంకుమను, అమ్మవారి కానుకలుగా అందజేస్తున్నారు. శాంతి స్వరూపిణిగా కొలువైఉన్న అమ్మవారిని, భక్తులు అమ్మవారిని దర్శించుకుంటూ వారి వారి మొక్కులు తీర్చుకుంటున్నారు. ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ నేటినుంచి పానగల్ అమ్మవారి గంగమ్మ జాతర వేడుకలు ప్రారంభం అయ్యాయని, ఈరోజు రాత్రి 12గంటలకు అమ్మవారు గ్రామ దేవతగా ముస్తాబయి గ్రామంలో ఊరేగింపుగా వెళ్లి, భక్తులకు దర్శనం ఇస్తారని, తెల్లవారుజామున 5గంటలకు ఆలయం వద్ద శాంతి స్వరూపిణిగా కొలువుతారని, ఈ జాతర వేడుకలు తిలిగించడానికి చుట్టు పక్కల గ్రామాల నుంచి వేలాదిమందిగా భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకుంటారని, అమ్మవారి దర్శనార్థం వచ్చే భక్తులకు ఎక్కడ ఎటువంటి ఆటంకాలు కలగకుండా, అమ్మవారి దర్శనం శీఘ్రదర్శనం అయ్యే విధంగా కార్యాచరణ చేపట్టారని తెలియజేశారు. ఇక అమ్మవారిని దర్శించుకునే భక్తులకు, పసుపు, కుంకుమ, నిమ్మకాయ, అమ్మవారి కానుకలుగా అందజేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముని కుమార్, గుణశేఖర్, మోహన్ గౌడ్, జైకృష్ణ, భాస్కర్ గౌడ్, మునిశేఖర్, లీలా మోహన్, ఢిల్లీకార్తీక్, పుణ్యం ఢిల్లీ కుమార్ పాల్గొన్నారు.

# విస్తృతంగా నేర నియంత్రణ చర్యలు

**చట్టాన్ని అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం**

**జిల్లా వ్యాప్తంగా రాత్రి, పగలు గస్తీలు పెంచి తనిఖీలు చేసి, చట్ట వ్యతిరేక శక్తులపై గట్టి నిఘా**

**ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి, జిల్లా వ్యాప్తంగా 238 మంది మద్యం సేవించిన వారికి కౌన్సిలింగ్ ఇచ్చాం**

**జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు**



**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:** జిల్లాలో రేయింబవళ్లు ఎన్ఫోర్స్మెంట్ విధులను పెంచి, నేర నియంత్రణ చేస్తూ, చట్ట వ్యతిరేకకార్యకలాపాలకు తావు లేకుండా ఉక్కు పాదం మోపి, శాంతిభద్రతల పరిరక్షణ చేయాలని జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు జిల్లా పోలీసులకు ఇది వరకే స్పష్టమైన ఆదేశాలు ఇచ్చి ఉన్నారు.జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా పోలీసులు ఎన్ఫోర్స్మెంట్ విధులను పెంచి గత వారం రోజుల్లో మంచి ప్రగతిని సాధించారు. ప్రతిరోజు స్పెషల్ పార్టీ పోలీసులతో తిరుపతి టౌను మరియు జిల్లాలోని ముఖ్య పట్టణాల్లో గస్తీ తిరుగుతూ అనుమానస్పద ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు చేసి మద్యం సేవించిన వారిని, రాత్రుల్లో అనవసరంగా తిరిగే అనుమానాస్పద వ్యక్తు లను, ఆకతాయిలను, న్యూసెన్సు చేయి వ్యక్తులను గత వారం రోజులుగా జిల్లాలో సుమారు 730 మంది పోలీస్ స్టేషన్‌కు తీసుకొని వచ్చి, ఆకతాయి యువకుల తల్లిదండ్రులను పిలిపించి వారికీ కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. అనవసరంగా రాత్రి సమయాలలో పట్టణాల్లో తిరగరాదు. బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం చేయరాదు. ఈ నేర నియంత్రణ చర్యలు అన్ని ఎంతో పవిత్రమైన తిరుపతిజిల్లాలో మరింత ప్రశాంత వాతావరణం కల్పించడానికి ఈ చర్యని పోలీస్ శాఖ తీసుకొన్నది. డ్రంక్ అండ్ డ్రైవ్ చేసిన 32 మంది వాహనదారులపై కేసులు నమోదు చేసి కోర్టులో జరిమానాలు, శిక్షలు పడేటట్లు చేయడం జరిగింది. జిల్లాలోని డీఎస్పీలు, సిఐలు, ఎస్ఐలు తమ పరిధిలో గల సమస్యాత్మక గ్రామాలను సందర్శించి, ప్రజలతో ముఖాముఖి మాట్లాడి, చట్టాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడమైనది. అందులో భాగంగా గత వారం రోజులుగా 398 గ్రామాలు సందర్శించి కార్యక్రమాలు నిర్వహించడమైనది. 42 సమస్యాత్మక గ్రామాలలో రాత్రిపూట అక్కడే బస చేసి, ఏ సమయంలోనైనా ప్రజలకు అందుబాటులో ఉంటామనే భరోసాను కల్పించారు.మైనర్ పిల్లలకు ద్విచక్ర వాహనాలను ఇచ్చిన తల్లిదండ్రుల పై కేసు నమోదు చేస్తామని, మైనర్లకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది.చట్టాన్ని అతిక్రమిస్తే ఎంతటి వారి పైన అయినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కావున దయచేసి ప్రజలు చట్టాన్ని గౌరవిస్తూ చట్టానికి లోబడి ఉండాలని జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు విజ్ఞప్తి చేశారు.

# రాబోయే తరానికి చదివే వరం

**నేను బడికి పోతా కార్యక్రమాన్ని విజయవంతం చేయండి**

**ఎంఈఓలు రుశేంద్రబాబు, దామోదర్ నాయుడు**



**ఐరాల, మేజర్‌న్యూస్:** విద్య ప్రతి మనిషికి దిక్సూచి, చిన్నతనంలో నేర్చుకున్న ఓనమాలు భవిష్యత్తుకు బాటలు వేస్తాయని నమ్మాల్సిన ఆవశ్యం ఎంతైనా ఉందని, బుడిబుడి నడకల చిన్నారులు కుటుంబ అవసరాల కోసం చదువు మానేసి భవిష్యత్తు అంధకారం చేసుకుంటున్నా విద్యార్థులారా బడి పిలుస్తుంది రండి కదలిరండి లినేను బడికి పోతా లికార్యక్రమం ను విజయవంతం చేయాలని ఎంఈఓ లు రుశేంద్ర బాబు, దామోదర్ నాయుడు పిలుపునిచ్చారు. మంగళవారం ఐరాల ఎంపీడీవో కార్యాలయం నందు నేను బడికి పోతా కార్యక్రమంలో భాగంగా ఎంఈఓ లు రుశేంద్రబాబు, దామోదర్ నాయుడు, తహసిల్దార్ శ్రీనివాసులు, ఈవో ఆర్ డి కుసుమకుమారి లు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగాఎమ్మార్వో శ్రీనివాసులు మాట్లాడుతూ అందరూ మనస్ఫూర్తిగా బడికి పోతా కార్యక్రమానికి కృషి చేసి విజయవంతం చేయాలని కోరారు. ఈఓఆర్‌డి కుసుమకుమారి మాట్లాడుతూ బాలికల నమోదు, ఆవశ్యకత పై ప్రసంగించారు. ఎంఈఓ లు రుశేంద్రబాబు, దామోదర్ నాయుడు మాట్లాడుతూ 6నుంచి13 సంవత్సరం లోపు ఉన్న విద్యార్థుల నమోదు 100% ఉండాలి. డ్రాప్‌ఔట్స్ పిల్లలను తిరిగి బడిలో చేర్పించాలని, నేను బడికి పోతా కార్యక్రమం 2024 జూన్ 12 నుండి 2024 జులై 12 వతేది వరకు జరుగుతుందని అన్నారు. మండల స్థాయి కమిటీల సభ్యులు 2024 జులై 12 వతేది వరకు డోర్ టు డోర్ సర్వే నిర్వహించి వంద శాతం నమోదును, తిరిగి డ్రాప్ ఔట్లను తిరిగి బడిలో చేర్పించడానికి కృషి చేయాలని కోరారు. ప్రతిరోజు నమోదు చేస్తున్నటువంటి విద్యార్థుల వివరాలను ఎంఆర్సికి పంపాలని కోరారు. రోజువారి కార్యక్రమంలో భాగంగా ర్యాలీలు, ప్లాకార్డులు, ప్రదర్శన విద్యాపరమైన స్లోకన్స్, ఆదర్శ పురుషుల చరిత్ర వంటి అంశాలతో ఉపాధ్యాయులు, పేరెంట్ కమిటీ సభ్యులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, సీఆర్పీలు విద్యార్థుల తల్లిదండ్రులను ప్రేరణ కలిగించి 100శాతం నమోదు సాధించడానికి, డ్రాప్ అవుట్ల సంఖ్యను జీరో చేయాలని కోరారు.

ప్రత్యేక అవసరాలు మారుమూల ప్రాంతం విద్యార్థులు బాలికల నమోదుపై ప్రత్యేక దృష్టి సాధించాలని కోరారు. ఇంకా ప్రభుత్వ పథకాలు, ప్రభుత్వం విద్యార్థులకు ఇస్తున్న ప్రోత్సకాలు గురించి తెలియజేసి2024 జులై 12 వ తేది నాటికి ప్రతి హ్యాబిటేషన్లోనూ 100శాతం 6-14 సంవత్సరాల పిల్లలు నమోదు, డ్రాప్స్‌ఔట్స్ జీరో చేసి హాయ్‌రాల మండలంలో 100శాతం ఈ కార్యక్రమం విజయవంతం అయ్యేటట్లు అందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌సి హెచ్‌ఎంలు చంద్రశేఖర్ నాయుడు, శాంత కుమారి, అజిత, ఐసిడిఎస్ సూపర్వైజర్ నిర్మల, వార్డెన్లు ఏకాంబరం, త్రివేణి, పంచాయతీ సెక్రటరీలు, వీఆర్వోలు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, సీఆర్పీలు, ఐఈఆర్టీలు తదితరులు పాల్గొన్నారు.



## సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

**కుప్పం, మేజర్ న్యూస్:** ఎన్డీఏ కూటమి అధికారంలోకి రాగానే ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేయడాన్ని కుప్పం న్యాయవాదుల సంఘం సభ్యులు ఆహ్వానించారు. మంగళవారం న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్, ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ల్యాండ్ టైటిల్ యాక్ట్ ని రద్దు చేస్తూ సంతకం చేసిన సీఎం చంద్రబాబు చిత్రపటానికి న్యాయవాదులు పాలాభిషేకం నిర్వహించి హర్షం వ్యక్తం చేశారు.

## అన్న క్యాంటీన్లు పరిశీలించిన కమిషనర్

**తిరుపతి మున్సిపాలిటీ, మేజర్‌న్యూస్:** తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గతంలో నిర్వహణలో వుండి మూతబడిన అన్న క్యాంటీన్లను మంగళవారం తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అదితి సింగ్ పరిశీలించారు. ముఖ్యంగా తిరుపతి నగరంలో ఎంఆర్ పల్లి పంచాయతీ ఆఫీసు ముందర, అదేవిధంగా ఈ.ఎస్.ఐ హాస్పిటల్ ముందర, న్యూ బాలాజీ కాలనీలోను, అదేవిధంగా స్విమ్స్ సర్కిల్ వద్ద గతంలో ఏర్పాటు చేసి, అటు తరువాత ప్రైవేట్ వ్యక్తులకు కేటాయించిన అన్న క్యాంటీన్లను కమిషనర్ పరిశీలిస్తూ త్వరలో నూతన ప్రభుత్వం అన్న క్యాంటీన్లను ప్రారంభించడం జరుగుతుందనే విషయాన్ని అధికారులకు తెలియజేస్తూ వాటి యొక్క స్థితిగతులను కమిషనర్ పరిశీలించడం జరిగింది. మూడు క్యాంటీన్లు ఖాళీగా వున్నాయని, స్విమ్స్ సర్కిల్ వద్దనున్న ప్రైవేట్ క్యాంటీన్ను త్వరలోనే ఖాళి చేయించి అన్న క్యాంటీన్ల నిర్వహణకు సిద్ధం చేయించాలని కమిషనర్ ఆదేశాలు జారీ చేసారు. అదేవిధంగా బాలాజీ కాలనీలోని గార్బేజ్ సెంటర్ ను, ఎం ఆర్ పల్లి సర్కిల్ నుండి పంచాయతీ ఆఫీస్ వరకు డ్రైనేజీ వ్యవస్థను కమిషనర్ పరిశీలించి ఎప్పటికప్పుడు కాలువల్లో చెత్తను తొలగించాలని, కాలువల్లో చెత్త వేసే వారిని



గుర్తించి జరిమానాలు విధించాలన్నారు. తిరుపతి పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు ప్రతిరోజు చెత్తను తడి చెత్త పొడి చెత్తగా వేరు చేసి తమ సిబ్బందికి అందజేయాలని కొంతమంది ప్రజలకు కమిషనర్ అదితిసింగ్ ఐఏఎస్ తెలియజేయడం జరిగింది. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజనీర్ తిరుమాలిక మోహన్, మునిసిపల్ ఇంజనీర్ చంద్రశేఖర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, డిఈ మహేష్, సానిటరీ సూపర్వైజర్ చెంచయ్య పాల్గొన్నారు.

# మరుపొంగళ్లతో గంగమ్మకు భక్తులు మొక్కులు

### - నెమలి పించం అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన గంగమ్మ





చల్లంగా చూడు గంగమ్మ తల్లీ... గంగమ్మ తల్లీ అంటూ భక్తజనం మంగళవారం శ్రీతాతయ్యగుంట గంగమ్మను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. పొంగళ్లు పెట్టి మొక్కులు చెల్లించి ప్రణమిల్లి వేడుకున్నారు. తిరుపతి గంగజాతర తర్వాత ఐదు మంగళవారాలు గంగమ్మకు భక్తులు మరుపొంగల్లి మొక్కులు తీర్చుకోవడం ఆనవాయితీ. ఇందులో భాగంగా గంగజాతర తర్వాత వచ్చిన నాల్గవ మంగళవారం కావడంతో కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారమైన తిరుపతి తాతయ్య గుంట గంగమ్మ పట్ల అపార భక్తి ప్రపత్తులతో భక్తులు అమ్మవారికి పొంగళ్లు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. దీంతో గంగమ్మ ఆలయం వేకువజాము నుంచి భక్తుల సందడి మొదలైంది. భక్తులు కుటుంబ సభ్యులతో కలిసి ఆలయానికి చేరుకున్నారు. పొంగళ్లు నైవేద్యంగా అమ్మవారికి సమర్పించి అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు భక్తుల రద్దీతో శ్రీతాతయ్యగుంట గంగమ్మ ఆలయం భక్తజన సందడి నెలకొంది. ఈ మేరకు ఉదయం ఆలయంలో అమ్మవారి మూలవిరాట్టు విగ్రహానికి అభిషేకం చేశారు. అనంతరం నెమలి పించన్లతో సర్వాంగ సుందర అలంకరణలో గంగమ్మ తల్లిని కొలువు తీర్చి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. జాతర మొక్కుబడి వేషాలతో చిన్నా పెద్ద తేడా లేకుండా భక్తులు భక్తి శ్రద్ధలతో ఆలయ ప్రదక్షిణ చేసి అమ్మవారి పాదాల వద్ద ప్రణమరిల్లి మొక్కులు చెల్లించారు. మరి కొందరు భక్తులు వేయికళ్ల దుత్తలు నెత్తిన పెట్టుకొని ఆలయ ప్రదక్షిణ చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. మొక్కుబడిలో భాగంగా భక్తులు ఆలయం వద్ద భక్తులకు అంబళ్లు పోసి, ప్రసాదాలు వితరణ చేశారు. ఆలయానికి విచ్చేసి భక్తులకు ఆలయ ఈవో కె. మమత అమ్మవారి దర్శనం ఏర్పాట్లు చేయించి ప్రసాదాలు వితరణ చేశారు. మేయర్ డాక్టర్ శిరీష గంగమ్మతల్లిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.

**వేషాలతో రంగస్థలి కళాకారులు మొక్కులు...**

మొక్కుబడిలో భాగంగా మంగళవారం రంగస్థలి కళాకారులు వివిధ వేషధారణలో గంగమ్మ ఆలయానికి విచ్చేసి అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. వివిధ పౌరాణిక వేషధారణతో విచ్చేసి కళాకారులు ఆలయ ప్రదక్షణ చేసి మొక్కులు చెల్లించుకున్నారు. క్రమం తప్పక ప్రతి ఏటా సామూహికంగా సాంప్రదాయ పౌరాణిక వేషాలతో రంగస్థలి కళాకారులు అమ్మవారికి మొక్కులు చెల్లించుకోవడం పట్ల మేయర్ డాక్టర్ శిరీష, ఆలయ ఈవో కె. మమత అభినందించారు. అనంతరం రంగస్థలి చైర్మన్ గుండాల గోపినాథ్ రెడ్డి ఆధ్వర్యంలో భక్తులు ప్రసాదాలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ రంగస్థలి కార్యదర్శి కేఎన్. రాజా. రంగస్థలి కళాకారులు పాల్గొన్నారు.

– తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్

## ప్రజావేదికలో వినతులు స్వీకరించిన నగర కమిషనర్

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్ న్యూస్:** నగర పాలక కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించిన కమిషనర్ డా. జె అరుణ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా నగరవాసులు పలు సమస్యలపై కమిషనర్ కు వినతి పత్రాలు అందించారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం సంబంధించి 4, ప్రధాన కార్యాలయం సంబంధించి -2 వినతులు అందాయన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. నగరపాలక కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి అందే వినతులను నిర్ణీత సమయంలో క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించి సమస్యలు పరిష్కరించాలన్నారు. సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ కమిషనర్ రామకృష్ణుడు, ఎంహెచ్వో డా అనిల్‌కుమార్ నాయక్, విభాగాల అధికారులు పాల్గొన్నారు.



స్పందన కార్యక్రమంలో భాగంగా అర్జీలను స్వీకరిస్తున్న నగరపాలక సంస్థ కమిషనర్ అరుణ



## భక్తుల సౌకర్యార్థం తిరుమలలో వైట్ కూల్ పెయింట్

**తిరుమల, మేజర్ న్యూస్:** టీటీడీ ఈవో జె.శ్యామలరావు ఆదేశాల మేరకు, భక్తులు ఎండకు ఇబ్బందులు పడకుండా మంగళవారం ఇంజనీరింగ్ అధికారులు కూల్ పెయింట్ వేశారు. తిరుమల గోకులం విశ్రాంతి భవనంలో సోమవారం జరిగిన ఇంజినీరింగ్ విభాగం అధికారుల సమీక్షా సమావేశంలో భక్తుల సౌకర్యాల దృష్ట్యా వైట్ కూలెంట్ పెయింటింగ్ పనులు వెంటనే చేపట్టాలని ఈఓ అధికారులను ఆదేశించారు. టీటీడీ ఈవో ఆదేశాల మేరకు శ్రీవారి ఆలయం, బేడి ఆంజనేయ స్వామి ఆలయం, వాహన మండపం, రాంభగీచ, భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే నాలుగు మాడ వీధుల్లో వైట్ కూల్ పెయింట్ వేశారు.



## ఏపీపీజీఈ సెట్ ఫలితాలు విడుదల

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నతవిద్యామండలి ఆధ్వర్యంలో శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం నిర్వహిస్తున్న ఏపిపిజిఇసెట్-2024 ఫలితాలు మంగళ వారం ఎస్వీయు ఉపకులపతి, సెట్ ఛైర్మన్ ఆచార్య వి.శ్రీకాంత్‌రెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే నెల 29 నుంచి 31 వరకు ఏపిపిజిఇసెట్- 2024 పరీక్షలు జరిగాయని, ఇందులో 13 సబ్జెక్టులతో 10,143 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా అందులో 8707 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారన్నారు. వీరిలో 7874 మంది విద్యార్థులు పాసయ్యారని, 90.44% ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ఏపి పిజిఇ సెట్ కన్వీనర్ ఆచార్య టి. రమాశ్రీ మాట్లాడుతూ ఏపిపిజిఇసెట్-2024 ఎంట్రన్స్ పరీక్షల ఫలితాల్లో 90.44% మంది ఉత్తీర్ణత సాధించడం జరిగిందన్నారు. ఫలితాలను https://cets.apsche.ap.gov.in/pgecet వెబిసైట్లో చూడ వచ్చున్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్య దామోదర్ రెడ్డి, మీడియా కోఆర్డినేటర్ ఆచార్య పి సి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## గో హంతకులపై కఠిన చర్యలు తీసుకోవాలి

### - బజరంగ్ దళ్ జిల్లా కన్వీనర్ కిరిటిరెడ్డి డిమాండ్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** దైవంగా భావించే గోమాతలను అక్రమంగా తరలిస్తూ వధించే గో హంతకులపై కఠిన చర్యలు తీసుకోవాలని విశ్వహిందూ పరిషత్ భజరంగదళ్ జిల్లా కన్వీనర్ కిరీటిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతినిత్యం గోవధు జరుగుతున్నాయని, ఇది మరింత అధికమయ్యే అవకాశాలు ఉన్నాయని ఇలాంటి చర్యలను అడ్డుకోవాలని సంబంధిత అధికారులకు విశ్వ హిందూ పరిషత్, భజరంగదళ్ అనేక సార్లు వినతి పత్రాలు సమర్పించినా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని తెలిపారు. అక్రమ గో రవాణాను అడ్డుకోవాల్సిన రవాణా శాఖ అక్రమ పధ శాలలను మూసి వేయాల్సిన పురపాలక శాఖ, పశు సంవర్ధక శాఖ తగిన



రీతిలో చర్యలు చేపట్టిక పోవడంతో మరింత మితిమీరుతున్నాయన్నారు. ఇప్పటికైనా సంబంధి అధికారులు గోవధను నిషేదించేలా చట్టం చేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇదే పరిస్థితి కొనసాగితే రాబోయే రోజుల్లో, గోవధ జరగకుండా ప్రత్యక్ష ఉద్యమాలు చేస్తామని తెలియజేశారు. ఈ సమావేశంలో విశ్వ హిందూ పరిషత్ భజరంగదేశ్ ప్రతినిధులు రాజీవ్ రెడ్డి, చంటి, రామకృష్ణ, వాసు, పురుషోత్తం, రమాదేవి, విజయలక్ష్మి, శ్రీనివాసన్, విష్ణుప్రతీ రెడ్డి పాల్గొన్నారు.

## రెవెన్యూ అలక్ష్యం బాధితుల ఆందోళన

### - పనులు అడ్డగింత - పరిహారం చెల్లిస్తేనే!

**గూడూరు, మేజర్‌న్యూస్:** మేఘ సంస్థ అడ్డగోలు దోపిడీయే కాదు... పేదల నుంచి సేకరించిన భూములకు పరిహారం చెల్లించడంలోనూ దౌర్జన్యానికి పాల్పడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. గత ప్రభుత్వ హయాంలో సాగరమాల రహదారి పనులు ప్రారంభం కాగ భూసేకరణలో అధికారులను అడ్డుపెట్టుకుని దౌర్జన్యానికి పాల్పడుతూ పనులు కొనసాగిస్తూ వచ్చారు. ప్రస్తుతం అధికారం మారడంతో రహదారికి భూములు కోల్పోయిన నిరుపేదలు గుత్తేదారుకు అడ్డుతిరిగారు. చిల్లకూరు మండలం ఉడతావారిపార్లపల్లి, అంకులపాటూరు, కలవకొండ గ్రామాలకు చెందిన లబ్దిదారులు పనులు అడ్డగించడం విశేషం. రహదారి నిర్మాణంలో కోల్పోయిన భూములకు న్యాయమైన పరిహారం అందించే వరకు పనులు జరగనివ్వమని పేర్కొంటున్నారు. ప్రభుత్వం నిరుపేదలకు భూముల పట్టా ఇవ్వగా ఆ బూముల్లో సాగు చేసుకుని జీవనాధారం పొందుతున్నట్లు పేర్కొంటున్నారు. అయితే భూములు కోల్పోవడంతో తమ కుటుంబాల పరిస్థితి ఇబ్బందికర పరిస్థితులు నెలకొంటున్నట్లు వాపోయారు. రెవెన్యూ అధికారులు సైతం తమ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపించారు. రహదారి గుత్తేదారుకు వత్తాసు పలుకుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు పరిహారం నిర్ణయం తీసుకున్నామంటూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వాపోయారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూ సేకరణ చట్టం ప్రకారం పరిహారం ఇచ్చే వరకు పనులు జరగనివ్వమని పేర్కొంటున్నారు.





**గత ప్రభుత్వ నిర్వహమే: తెలుగుయువత అధ్యక్షులు**

గత ప్రభుత్వం వ్యవహరించిన తీరు కారణంగానే పేదలు రోడ్డు ఎక్కాల్సిన పరిస్థితి వచ్చిందని మండల తెలుగు యువత అధ్యక్షులు మేకల కుమార్‌యాదవ్ పేర్కొన్నారు. భూ సేకరణ చట్టం ప్రకారం పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గుత్తేదారు సైతం తగు నిర్ణయం తీసుకునేవరకు పనులు నిలిపి వేయాలని లేదంటే ఆందోళన తీవ్ర తరం చేస్తామన్నారు.

## విద్యార్థుల చేతుల్లో దేశ భవిష్యత్తు

### - ఎమ్మెల్యే పులివర్తి నాని

**చంద్రగిరి, మేజర్ న్యూస్:** దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఆధారపడి ఉందని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. గురువారం యర్రావారిపాళెం మండలంలోని ఆదర్శ పాఠశాలలో నిర్వహించిన పాఠ్యాంశాల పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ పాఠశాలలు అవసరమైన మౌళిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని వెల్లడించారు. మైనర్లు వాహనాలను నడపవద్దని, ఇతరులను దూషించడం చేయొద్దన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాల. ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకొని ప్రణాళికబద్ధంగా కృషి చేయాలని సూచించారు. సమాజంలో జరుగుతున్న అరాచకాలపై అందరూ అవగాహన పెంచుకోవాలని, ఇతరులను చైతన్యం చేయాలని చెప్పారు. కార్యక్రమంలో ఎంఆర్ఓ బాలకృష్ణన్, డివై ఈవో బాలాజీ, ఎంపీడీవో మధుసూదన్ రావు,ఎంఈఓ బాలసుబ్రమణ్యం, చిన్నగొట్టిగల్లు మండలం ఎంఈఓ సత్యనారాయణ, ఎంఆర్ఓ నాగరాజు, ఎంపిడిఓ సోమశేఖర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## వైసీపీకి వత్తాసు పలికిన వారిపై చర్యలు తప్పవు

### - పార్టీలకు అతీతంగా సంఘమిత్రలు పని చేయాలి : ఎమ్మెల్సీ కంచర్ల

కుప్పం, మేజర్‌న్యూస్: కుప్పం తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో పట్టుభద్రుల ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్‌ను కుప్పం నియోజకవర్గం సంఘమిత్ర యూనియన్ అధ్యక్షులు కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో సంఘమిత్రలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా భారీ గజ మాల వేసి, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ, వైసీపీకి వత్తాసు పలికిన వారిపై తప్పకుండా చర్యలు తీసుకుంటామన్నారు. పార్టీలకు సంబంధం లేకుండా సంఘమిత్రలు వారి పని వారు చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘమిత్రలు, తదితరులు పాల్గొన్నారు.





## గంగమ్మకు శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం సారె సమర్పణ

### - ఈవో నాగేశ్వరరావు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం నుండి శ్రీకాళహస్తి పట్టణం పానగల్లు గంగమ్మ జాతర సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం నుండి పానగల్లు గంగమ్మకు సారెను దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎస్.వి నాగేశ్వరరావు పవన్ కళ్యాణ్ గంగమ్మ కమిటీకి అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అధికారులు భక్తులు పాల్గొన్నారు.



## రాష్ట్ర వ్యాప్తంగా గంజాయిని నియంత్రించాలి

### - చిత్తూరు పార్లమెంటు అధ్యక్షులు త్యాగరాజు

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర వ్యాప్తంగా గంజాయి సాగుతో పాటు విక్రయాన్ని నియంత్రించాలని టీఎన్ఎస్ఎఫ్ చిత్తూరు పార్లమెంటు అధ్యక్షులు త్యాగరాజు తెలిపారు. మంగళ వారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హెూమ్ మంత్రి వంగలపూడి అనితను అమరావతిలో తెలుగు నాడు విద్యార్థి సమాఖ్య చిత్తూరు పార్లమెంటు అధ్యక్షులు త్యాగరాజు మర్యాద పూర్వకంగా కలివారు. ఈ సందర్భంగా హెూమ్ మంత్రికి రాష్ట్రవ్యాప్తంగా గంజాయిని నియంత్రించాలని, నిరుద్యోగుల కోసం పోలీసు శాఖలో ఉద్యోగ భర్తీ చేయాలని వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు, యువత గంజాయిని త్రాగడం ద్వారా మత్తుకు బానిసై వారి భవిష్యత్తును అంధకారమయం చేసుకుంటున్నారని, కావున గంజాయిని విక్రయించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.



హెూం మంత్రి వంగలపూడి అనితకు వినతిపత్రం సమర్పించిన టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు త్యాగరాజు

# స్విమ్స్‌కు రూ.10 లక్షల విరాళం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీవెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) ఆసుపత్రికి జార్ఖండ్ రాష్ట్రం, జంషెడ్ పూర్ చెందిన సరళా ఇంజనీరింగ్ లిమిటెడ్ కంపెనీ రూ.10 లక్షల) రూపాయల విరాళం ఇచ్చారు. ఈ మేరకు మంగళవారం స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్ వి రవికుమార్ కు విరాళం చెక్కును సరళ ఇంజనీరింగ్ లిమిటెడ్ కంపెనీకి చెందిన ప్రతినిధి రాఘవేంద్ర అందజేశారు. సందర్భంగా కంపెనీ ప్రతినిధి రాఘవేంద్ర మాట్లాడుతూ స్విమ్స్ పేద ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు పది లక్షలు విరాళంగా అందజేసినట్లు తెలిపారు. ఉపకులపతి డా.ఆర్.వి.కుమార్ దాత సరళా ఇంజనీరింగ్ లిమిటెడ్ కంపెనీ వారికి కంపెనీ ప్రతినిధి వై రాఘవేంద్రకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# మండల కార్యాలయంలో బడికి పోతాం కార్యక్రమం



**బంగారుపాళ్యం, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయ సమావేశ మందిరంలో మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు వార్డ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్స్‌కు పంచాయతీ కార్యదర్శులకు 'నేను బడికి పోతా 'అనే కార్యక్రమంపై సమావేశం జరిగినది. ఈ కార్యాక్రమం జులై 15వ తేదీ వరకు జరుగుతుంది.ప్రతి పాఠశాల అవాస ప్రాంతంలో పాఠశాల హెబిటేషన్ కమిటీలో కన్వీనర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు చైర్మన్‌గా పాఠశాల కమిటీ చైర్మన్ వార్డ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్, వాలంటీర్ సభ్యులుగా ఉండి అవాస ప్రాంతంలోని బడి బయటి పిల్లలను బడిలో నమోదు కావలసిన పిల్లలను డ్రాప్ ఔట్‌లను గుర్తించి ప్రతి ఒక్కరినీ పాఠశాలలో నమోదు చేయించాలి. ఈ కార్యక్రమం అన్ని పాఠశాలల్లో విజయవంతంగా నిర్వహించాలని మండల విద్యా శాఖాధికారులు నాగేశ్వరరావు, రమేష్ బాబులు తెలియజేసినారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి శివ శంకర, తహసీల్దార్ సూచిత్ర ప్రసంగిస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపినారు. ప్రధానోపాధ్యాయులు సిఆర్‌పిలు పాల్గొన్నారు.

# ఘనంగా టీడీపీ విజయోత్సవ ర్యాలీ



**కుప్పం, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కొటాలూరు పంచాయతీ సర్పంచ్ రాజేంద్రన్, యూనిట్ ఇంచార్జ్ సంజీవి రాజు ఆధ్వర్యంలో నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన సందర్భంగా విజయోత్సవ ర్యాలీ కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# త్రివిక్రమ్ శ్రీనివాస్‌కి వీడ్కోలు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** తిరుమల శ్రీ కలియుగ వెంకటేశ్వర స్వామి దర్శనార్థం వచ్చి, తిరుగు ప్రయాణం అవుతున్న, తెలుగు సినిమా దర్శకులు, మాటల మాంత్రికులు, మాకు సన్నిహితులు, త్రివిక్రమ్ శ్రీనివాస్ ని తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయం లో జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి, అంజూరు చక్రధర్ పయాజ్ మర్యాదపూర్వకంగా కలిసి వీడ్కోలు పలకడం జరిగింది.



# తరగతి గదిలో దేశ భవిష్యత్తు నిర్మితమవుతుంది

**- ఎమ్మెల్యే పులివర్తి నాని**



**చంద్రగిరి (చిన్నగొట్టిగల్లు), మేజర్‌న్యూస్:** దేశ భవిష్యత్తు తరగతి గదిలో నిర్మితమవుతుందని ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. మంగళవారం చిన్నగొట్టికల్లు మండలంలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోనే బంగారు భవిష్యత్తు ఉంటుందని, కష్టపడి చదవి ఉన్నతస్థాయికి ఎదగాలని అన్నారు. మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని ఆయన చెప్పారు. డిగ్రీ కాలేజీ ఏర్పాటుకు ప్రభుత్వంతో చర్చించి ప్రణాళికలు సిద్ధం చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సత్యనారాయణ, ఎంఆర్‌ఓ నాగరాజు, ఎంపిడిఓ సోమశేఖర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శివ కుమార్, టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బంగారం భవిష్యత్తు అందించడమే నా లక్ష్యం

**- గత ఎన్నికల్లో ఉపాధ్యాయుల పాత్ర మరువలేనిది - ఎమ్మెల్యే పులివర్తి నాని**

**పాకాల(చంద్రగిరి), మేజర్ న్యూస్:** విద్యార్థులకు బంగారు భవిష్యత్తు అందించడమే నా ముందున్న లక్ష్యమని ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. మంగళవారం పాకాలలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు బుక్స్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ ప్రయివేట్ పాఠశాలకు ధీటుగా ప్రభుత్వం బడులు ఉన్నాయని తల్లిదండ్రులు సహకరించి ప్రభుత్వ బడుల్లో పిల్లలకు చేర్పించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల కోసం అనేక కార్యక్రమాలను చేపడుతుందని పేర్కొన్నారు. గత ఎన్నికల్లో ఉపాధ్యాయుల తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టారని, వారి కృషి మరువలేనిదని కొనియాడారు. ఎప్పుడు ఏ సమస్య తలెత్తినా పులివర్తి కుటుంబం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే బృహత్తరమైన కార్యక్రమం ఉపాధ్యాయుల చేతులలో ఉందని స్పష్టం చేశారు. అనంతరం 10వ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎమ్మెల్యే పులివర్తి నాని అభినందించారు. స్కూలు విద్యార్థిని, విద్యార్థులకు స్కూల్ బ్యాగ్, పాఠ్యపుస్తకాలు, స్కూల్ యూనిఫామ్ కలిగిన కిట్టును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పంచాయతీ దుకాణాలు సీజ్

**రేణిగుంట, మేజర్ న్యూస్:** రేణిగుంట పంచాయతీ బస్టాండ్ ఆవరణలో ఉన్నటువంటి పంచాయతీ దుకాణాలను సీజ్ చేసిన గ్రామపంచాయతీ అధికారులు అధికారులు. గత ప్రభుత్వలో గ్రామపంచాయతీ వార్డు సభ్యులుగా ఉన్న కొందరు దుకాణం ఆధీనంలో ఉండగా 2023-2024 సంవత్సరానికి సంబంధించి మొండి బకాయిలు చెల్లించకుండా వ్యవహరించడంతో మంగళవారం పంచాయతీ అధికారులు దుకాణాలను సీజ్ చేశారు. ఈ దుకాణాలకు సంబంధించి గత గతవారం పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ వార్డు సభ్యులు అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశలో మొండిబకాయలు చెల్లించాలని తెలిపినప్పటికీ మిన్నగా ఉండడంతో టిడిపి పంచాయతీ వార్డు సభ్యులు ఎంజిరెడ్డి వ్యతిరేకించి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు వ్యవహరించాలని సూచించారు. అంతకుముందు టిడిపి పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా పలువురు నాయకులు పంచాయతీ కార్యదర్శికి ఫిర్యాదు చేసారు. ఇన్నేళ్లుగా పంచాయతీ ఆదాయానికి ఆయనకి గండి కొడుతున్న నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఏంటని ప్రశ్నించారు. దీనికి సంబంధించి పంచాయతీ కార్యదర్శిని వివరణ కోరగా గత ఏడాది నుండి చెల్లించకపోవడంతో చేసామని తెలిపారు.



# కాశీ విశ్వనాథునికి తలనీలాలు సమర్పణ

**- గాండ్ల, తెలికుల బిసి సాధికార సమితి రాష్ట్ర సభ్యులు కన్నావరం హరిబాబు**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ఉత్తర కాశీగా పిలవబడే వారణాసి గంగా నది ఒడ్డునఉన్న కాశీ విశ్వనాథునికి తలనీలాలు సమర్పించానని మీడియా ద్వారా సమాచారం తెలిపిన తెలుగుదేశం పార్టీ గాండ్ల, తెలికుల బిసి సాధికార సమితి రాష్ట్ర సభ్యులు కన్నావరం హరిబాబు. తదనంతరం వారు మాట్లా డుతూ గత సంవత్సరం గంగానది పుష్కర స్నానానికి వెళ్లిన సందర్భంలో కాశీ విశ్వనాథునికి బొజ్జల కుటుంభం మీద అర్చనలు పూజలు నిర్వహించి 2024లో జరిగే ఎన్నికల కురుక్షేత్ర సంగ్రామంలో తెలుగుదేశం పార్టీ అత్యధిక మెజారిటీతో గెలవాలని అదేవిధంగా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో కీర్తిశేషులు బొజ్జల గోపాలకృష్ణా రెడ్డి తనయుడు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అత్యధిక భారీ మెజారిటీతో గెలిపించాలని స్వామిని ప్రార్థించానని తెలిపారు. అదేవిధంగా ఎన్డీఏ కూటమికి ఎవరకి కూడా ఊహకు అందని విధముగా 164 సీట్లు రాష్ట్ర ప్రజలు అందిం చారని అదేవిధంగా శ్రీకాళహస్తి నియోజక వర్గం ప్రజలు బొజ్జల సుదీర్ రెడ్డిని 43,304 ఓట్ల మెజారిటీతో విజయం అందించారని ఓటు వేసిన ప్రతి ఒక్క వ్యక్తికి ఎప్పుడు రుణపడి ఉంటామని తెలిపారు. అందుకనుగుణంగా మంగళవారం రోజున గంగమ్మకు సారే సమర్పించి కాశీ విశ్వనాథ స్వామికి అర్చనలు, పూజలు నిర్వహించి తలనీలాలు సమర్పణతో మొక్కులు తీర్చుకున్నాని హరిబాబు తెలిపారు.



**తలనీలాలు సమర్పిస్తున్న కన్నవరం హరిబాబు**

# ఘనంగా బిజెపి నేత కోలా ఆనంద్ పుటినరోజు వేడుకలు

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** మండలంలోని గుండేలు గుంట పంచాయితీ విరూపాక్షపురం గ్రామంలో బిజెపి శ్రేణుల ఆధ్వర్యంలో ముందస్తు జన్మదిన వేడుకలు బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ కుమార్ జరుపుకున్నారు. విరూపాక్షపురం గ్రామంలో బిజెపి శ్రేణులు, గ్రామస్తులు బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ కుమార్ ను ఘన స్వాగతం పలికి, శాలువాలతో పులమాలతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కోలా ఆనంద్ గ్రామస్తులకు అన్నదానం నిర్వహించారు. ఆనంద్ కుమార్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రైతన్నలకు అండగా ఉంటారని ఇచ్చిన హామీలు మరోసారి నిరూపించుకున్నారని, ఈరోజు 17 విడత ప్రధానమంత్రి కిసాన్ యోజన పథకం ద్వారా రైతుల ఖాతాలో సొమ్మును జమ చేస్తున్నారని, రైతులు ఈ నగదును ఉపయోగించుకొని వ్యవసాయానికి కావాల్సిన వస్తువులు కొనుగోలు చేసి, వారి పంటలు పండించుకుంటూ లబ్ధి పొందుతున్నారని, రైతన్నలకు సంక్షేపక్కల ద్వారా ఆదుకుంటున్న ప్రధాని మోదీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మోదీ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ఇటు ఆంధ్రప్ర దేశ్లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో ప్రజలు సుభిక్షంగా ఉండి, ప్రజారంజకమైన పరిపాల కొనసాగుతుందని తద్వారా దేశ అభివృద్ధి ఎంతగానో జరుగుతుందన్నారు.



# వృద్ధాశ్రమంలో అన్నదానం

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం చెందిన వేలాయుథం నీరజ, హేమంత్ కుమార్ శైలజ, పిల్లల కిమయ కనిష్క వీరిద్దరి మొదటి పుట్టినరోజు సందర్భంగా వీరి తల్లిదండ్రులు వృద్ధులకు అన్నదానం, దుస్తులు పంపిణీ చేశారు. వృద్ధుల మధ్యలో జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. కార్యక్రమంలో వారి తల్లిదండ్రులు గంగా ధర్ పి.డి, శ్యామచరణ్. స్పందన వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## ముత్యాలమ్మకు పొంగళ్ళు



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని పచ్చికాపలం సమీపంలో ఉన్న ముత్యాలమ్మకు గ్రామస్తులు పొంగళ్ళ పెట్టారు. గ్రామ దేవత ముత్యాలమ్మను ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. పొంగళ్ళు పెట్టి తమ భక్తిని చాటుకున్నారు.

## మైమరపించిన "మరువాడ గాత్రం



**తిరుపతి కల్చరల్, మేజర్‌న్యూస్:** ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుమని 'ఇస్కాన్' ఆలయంలో మంగళవారం సాయంత్రం అమెరికాకు చెందిన మరువాడ భీమ శంకర్ నిర్వహించిన గాత్ర కచేరి శ్రోతలను ఆకట్టుకుంది. ఎస్వీ సంగీత నృత్య కళశాలలో సంగీతాన్ని సభ్యసించిన బీమా శంకర్ అమెరికాలో ఉద్యోగం చేస్తూ సంగీత వ్యాప్తికి విశేషకృషి చేస్తున్నారు. సంగీతానికి సంబంధించి అనేక వ్యాసాలు, విశ్లేషణాత్మక సదస్సులు నిర్వషిస్తున్నారు. ఇటీవల ఆయన " హంసధ్వని" పేరిట ప్రత్యేశ పుస్తకాన్ని వ్రాసారు. రంగనాధుడే, వేంకటాచల నిలయం, యాదవ నీభా, స్మరవారం, భావములోన వంటి పలు వాగ్గేయకారుల రచనలను భక్తి భావంతో ఆలపించి భక్తుల ప్రశంసలు అందుకున్నారు. ఈ కచేరీకి వయోలిన్ పై జగదీశ్వరరావు మృదంగంపై మధుసూదన్ వాయిద్య సహకారం అందించారు.

## విద్యార్థులకు విద్య ఉపయోగకర వస్తువులు పంపిణీ



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** బిసివై పార్టీ జాతీయ అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్ జన్మదినాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు విద్యా ఉపయోగకర వస్తువులు పంపిణీ చేశారు మండలంలోని 29ఎ చింతమాకులపల్లి ప్రాథమిక పాఠశాలలో హరిబాబు యాదవ్ యువసేన కుమ్మర గిరిబాబు పాత పుస్తకాలతో పాటు విద్య వస్తువులను ఉచితంగా అందించారు బి సి వై పార్టీ అధినేత రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో హరిబాబు యాదవ్ ఆదేశాల మేరకు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు గిరిబాబు తెలిపారు ఈ కార్యక్రమంలో సత్య యాదవ్ భరత్ కుమార్ హైదరాబాద్ శివ అన్నవరం కృష్ణ దుర్గ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్డీఏ కూటమి గెలుపులో కార్యకర్తల కృషి అభినందనీయం



**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** గూడూరు నియోజకవర్గంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో గూడూరు అర్బన్ మండలంలో ఎన్డీఏ కూటమి గెలుపులో బిజెపి కార్యకర్తలు చేసిన కృషి అభినందనీయమని గూడూరు అర్బన్ మండల పార్టీ అధ్యక్షులు ఆరికట్ల బాలకృష్ణ నాయుడు పేర్కొన్నారు. మంగళవారం గూడూరు రెండో పట్టణం నరసింగరావుపేటలోని బిజెపి అర్బన్ మండల పార్టీ కార్యాలయంలో పట్టణ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో అర్బన్ మండల పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ బిజెపి బలోపేతానికి సమర్ధవంతంగా కృషి చేయాలన్నారు. గూడూరు మున్సిపాలిటీలో ఎన్డీయే కూటమి అభ్యర్థులను గెలిపించుకునేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపియువ నాయకులు కే దయాకర్, పట్టణ ఉపాధ్యక్షులు.. జీవి నాయుడు, బల్లి ప్రభాకర్ రావు, డాక్టర్ మహేష్, పట్టణ ప్రధాన కార్యదర్శులు గుంజి శ్రీనివాసరావు, వీరి బోయిన వెంకటేష్ యాదవ్, ఓబిసి అధ్యక్షులు.. కటికాల సురేష్, ప్రధాన కార్యదర్శులు.. నాగం హరికృష్ణ, శివ, పట్టణ కార్యదర్శులు నీలి ధనుంజయ, గుంజి ప్రేమ సుందర్, చిట్టి, పట్టణ బిజెపి నాయకులు.. తూపిల్ రమేష్, అట్ల దిలీప్, మహిళా నాయకులు గుంజి భవాని, తూపిలి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## శివయ్య సేవలో తెలంగాణ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి స్వామి దేవస్థానం నకు తెలంగాణ రాష్ట్రం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వారి కుటుంబ సభ్యులతో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానానికి విచ్చేశారు. వారికి దేవస్థానం ఏ.ఈవో సతీష్ మల్లి స్వాగతం పలికి శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి ప్రత్యేక దర్శనం చేయించారు. శ్రీ మృత్యుంజయ స్వామి సన్నిధానం వద్ద తెలంగాణ రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వారిని వారి కుటుంబ సభ్యులను దేవస్థానం అధికారులు శేష వస్త్రంతో సత్కరించి శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఏ.ఈఓ సతీష్ మల్లి టెంపుల్ పి.ఆర్.ఓ నాగభూషణ్ నాయక్, రవి,శ్రీనాథ్, టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శన్ టెంపుల్ సూపరింటెండెంట్, సిఎస్ఓ నాగభూషణం యాదవ్. ఆలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## ఆధ్యంతం ఆధ్యాత్మికతం హరికథాగానామృతం...




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** వేమన విజ్ఞాన కేంద్రంలోని ఆడిటోరియంలో మంగళవారం ప్రముఖ భాగవతా కథా కళాకారులు ప్రదర్శించిన హరికథాగానామృతం ఆధ్యాంతం ఆధ్యాత్మికత భావనతో ప్రేక్షకుల హృదయాలని పులకింపజేసింది. మనోవికాస్, అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారుల సంయుక్త ఆధ్వర్యంలో యశోదనగర్ ని వేమన విజ్ఞాన కేంద్రం ఆడిటోరియంలో చేపడుతున్న నిరంతరాయ సప్తగిరి సంగీత సప్తాహం మంగళవారంతో మూడో రోజుకు చేరుకుంది. సప్తగిరి సంగీత సప్తాహంలో భాగంగా మంగళవారం ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు వివిధ ప్రాంతాలకు చెందిన ప్రముఖ భాగవత హరికథా కళాకారులు రామాయణ భారత ఇతిహాసాలలోని పలు ఘట్టాలను చక్కటి అభినయంతో గానం చేసి శ్రోతులను మైమరిపించారు. ఉదయం 9 గంటలకు హరికథా పితామహుడు ఆదిభట్ల నారాయణ దాస విరచిత కీర్తనల గానగోష్ఠి గానం చేశారు. అనంతరం హరికథా కళాకారులు మండూరి లక్ష్మీకుమారి శ్రీనివాస చరిత్ర, లక్ష్మీరాజ్యం బృందం జానకీ శపథం, యండమూరి శిఖామణి భక్త ప్రహ్లాద, తాడేపల్లె గూడెంకు చెందిన కావూరి శారద సీతాకల్యాణం వంటి అద్భుత ఘట్టాలను సందర్భానుచితంగా రాగయుక్తంగా పద్యాలపనతో హరికథ గానం చేసి సభికులను ఆకట్టుకున్నారు. వీరితో పాటు గుంటూరుకు చెందిన ధూళిపాళ శివరామకృష్ణ శర్మ, గుంటూరుకు చెందిన వెంకట సింహాచల శాస్త్రి, హైదరాబాద్ కి చెందిన శ్రీరాం భట్టర్, తెనాలికి చెందిన గాలి శివపార్వతి వంటి సుమారు 20 మంది హరికథా కళాకారులు ఇతిహాస పురాణాలలోని వైవిధ్య భరితమైన ఘట్టాలను వినసొంపుగా గానం చేసి ఆహుతులని అలరింపజేశారు. మూడ రోజు హరికథ గానం చేసిన కళాకారుల బృందాలను నిర్వాహకుడు పున్నమరాజు మురళీకృష్ణ అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారుల సంఘం ప్రధాన కార్యదర్శి గంగులప్ప శాలువ, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించి అభినందించారు. కాగా సప్తగిరి సంగీత సప్తాహంలో భాగంగా నాల్గవ రోజైన బుధవారం ఉదయం నుంచి అర్ధరావత్రి వరకు ప్రముఖ సంగీత విద్యాంసులచే దాస సాహిత్య స్వర ధార కార్యక్రమం జరుగనుంది.

## నెలవల విజయశ్రీ రాజకీయ ఉన్నత శిఖరాలు చేరుకోవాలి

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** దివంగత తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు,మాజీ నుడా డైరెక్టర్ గూడూరు రఘునాథ్ రెడ్డి నివాసానికి సూళ్లూరుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ-పార్థసారథి దంపతులు మంగళవారం విచ్చేసారు. నాయుడుపేట మాజీ సర్పంచ్ గూడూరు ప్రభావతమ్మ, పార్టీ యువ నాయకులు గూడూరు సుధీర్ రెడ్డి లను మర్యాదపూర్వకంగా కలిసి ఎన్నికలలో తన గెలుపుకు కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ గూడూరు ప్రభావతమ్మ ను సన్మానించి వారి నాయకత్వ పటిమను కొనియాడారు. ఈ సందర్భంగా నెలవల విజయ శ్రీ దంపతులను సన్మానించిన అనంతరం గూడూరు





ప్రభావతమ్మ మాట్లాడుతూ సూళ్లూరుపేట నియోజకవర్గం మొట్టమొదటి శాసనసభ్యులుగా ఎన్నికైన నెలవల విజయశ్రీ తన తండ్రి అడుగుజాడలలో నడుస్తూ ప్రజలకు సేవ చేస్తూ రాజకీయంగా ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దంపతులను తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు అవధానం సుధీర్, తెలుగు యువత నాయకులు చెన్నారెడ్డి సుబ్బా రెడ్డి, అందిలి పోలయ్య యాదవ్, గుండాబోయిన సందీప్ యాదవ్, చెరువు గోపాల్, నియోజకవర్గ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ కాలేషా, షేక్ జాకీర్ మొదలగు వారు సన్మానించి అభినందనలు తెలియజేశారు.

## జలదిగ్బంధంలో నేతాజీ నగర్

### - అవస్థల్లో కాలనీవాసులు

**చౌడేపల్లి, మేజర్ న్యూస్:** గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి పట్టణంలోని నేతాజీ నగర్ లోనికి వర్షపు నీరు వచ్చి రోడ్లన్నీ జలమయమయ్యాయి దీంతో కాలనీవాసులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అర కొర రోడ్డు వేసి కాలువలు ఏర్పాటు చేయకుండా వదిలేయడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడిందని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు అడపాదడపా కురుస్తున్న వర్షానికి రోడ్డు జలమయమై నడిచేందుకు వీలు లేకుండా పోతుంది దీంతో నగర్ వాసులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు వర్షపు నీటిలోకి విషసర్పాలు రావడంతో చిన్నారులు వృద్ధులు బయటకు రావాలంటేనే భయపడుతున్నారు ఆర్టీసీ బస్టాండ్ నుంచి కాలనీ చివరి వరకు పూర్తిగా వర్షపు నీటితో నిండిపోయింది అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని నేతాజీ నగర్ వాసులు కోరుతున్నారు.



## మంత్రులను కలిసిన తెదేపా మండల నాయకులు

**చిట్టమూరు మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రులను తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు, సీనియర్ నాయకులు మారంరెడ్డి జనార్ధన్ రెడ్డి,నల్లారెడ్డి రాజేష్ రెడ్డి, గుండబోయిన కస్తూరయ్య యాదవ్‌లు మంగళవారం కలుసుకుని పూలమాలలు, శాలువాలతో సన్మానించి, సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ సూచనలతో మండల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని రవాణా శాఖ మంత్రి ఎం రాంప్రసాద్ రెడ్డి,మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణలను కలుసుకుని వినతి పత్రాలను సమర్పించారు. చిట్టమూరు నుండి చెన్నై,తిరుమల,హైదరాబాదుకు గతంలో కొనసాగిన బస్సు సర్వీసులను పునరుద్ధరించాలని రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డికి, చిట్టమూరు మండల అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపి సహకరించాలని మంత్రి పొంగూరు నారాయణను కలిసి విన్నవించినట్లు మేజర్ న్యూస్‌కు ఫోన్లో తెలిపారు.





# వైభవంగా పానగల్ గంగమ్మ జాతర

### గంగమ్మ సేవలో బొజ్జల బృందమ్మ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం పానగల్ గంగమ్మ జాతర వేడుకలు ప్రారంభం కావడంతో చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుంటూ మొక్కులు తీర్చుకుంటున్నారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి తల్లి శ్రీకాళహస్తి నియోజకవర్గం సీనియర్ టిడిపి నాయకురాలు బొజ్జల బృందమ్మ పానగల్ గంగమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఆమెను ఆలయకమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికి ప్రత్యేక అమ్మవారి దర్శనం ఏర్పాట్లు నిర్వహించారు అనంతరం ఆమెను శాలువాలతో పూలమాలతో సత్కరించి ఆమెకు అమ్మవారి ప్రసాదాన్ని అందజేశారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం టిడిపి సీనియర్ నాయకులు బోజ్జల బృందమ్మ మాట్లాడుతూ అనేక ఏళ్ళగా పానగల్ ప్రాంతంలో పానగల్ గంగమ్మ ఆలయంలో అమ్మవారి జాతర వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించబడేవని, చుట్టు పక్కల గ్రామాల నుంచి వేలాది మందికి అమ్మవారిని దర్శించుకునే వారిని, ఈ అమ్మవారి దయవల్లే తన కుమారుడు బొజ్జల సుధీర్ రెడ్డి నేడు ఎమ్మెల్యేగా గెలుపొంది ప్రజాసేవ చేస్తున్నాడని, తాను నేడు అమ్మవారిని దర్శించుకోవడం ఆనందంగా ఉండటం ఆనందంవ్యక్తం చేశారు. ఈ అమ్మవారి దయవల్ల తమ గ్రామం, నియోజకవర్గం సుభిక్షంగా ఉండి, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆ అమ్మ వారిని కోరుకుంటున్నానని తెలియజేశారు.



# చిన్నశేష వాహనంపై మోహన కృష్ణుడిగా ప్రసన్న వేంకటేశ్వరస్వామి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** అప్పలాయగుంట ప్రసన్న వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో రెండో రోజైన మంగళవారం ఉదయం 8గంటలకు స్వామి వారు ఐదు తలల చిన్నశేష వాహనంపై మోహన కృష్ణుడి అలంకారంలో దర్శనమిచ్చారు. చిన్నశేష వాహనం శ్రీవారి వ్యక్తరూపమైన పాంచభౌతిక ప్రకృతికి సంకేతం. కనుక ఈ వాహనం పంచభూతాత్మకమైన విశ్వానికి, అందులో నివసించే జీవునికి వరాలిస్తుంది. పంచశిరస్సుల చిన్నశేషుని దర్శనం మహాశ్రేయస్కరం. సాయంత్రం 5.30 నుండి 6.30 గంటల వరకు ఊంజల్‌సేవ, రాత్రి 7 నుండి 8 గంటల వరకు హంస వాహనసేవ జరగనుంది. వాహనసేవలో ఆలయ ఏఈవో రమేష్, సూపరింటెండెంట్ శ్రీవాణి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శివ కుమార్ పాల్గొన్నారు.

## హంస వాహనంపై ప్రసన్న వేంకటేశ్వరస్వామి

అప్పలాయగుంట శ్రీప్రసన్న వేంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాల్లో మంగళవారం రాత్రి సరస్వతి అలంకారంలో స్వామివారు హంస వాహనంపై భక్తులను అనుగ్రహించారు. రాత్రి 7గంటలకు వాహన సేవ ప్రారంభమైంది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ వాహన సేవలో ఏఈవో రమేష్, సూపరింటెండెంట్ శ్రీవాణి, కంకణ భట్టర్ సూర్యకుమార్ ఆచార్యులు టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శివకుమార్ పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే పులివర్తి నానికి సంఘాల నాయకుల సన్మానం

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని పలు సంఘాల నాయకులు కలిసి ఘనంగా సన్మానించి అభినందించారు. దృశాలువతో సత్కరించి సన్మానించారు. చంద్రగిరి కోటపై టిడిపి జెండా ఎగరవేసిన నాయకునికి సాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. మూలస్థాన ఎల్లమ్మ ఆశీస్సులతో మరెన్నో పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి రాష్ట్రాల పోలీస్ సంఘం మాజీ ఉపాధ్యక్షులు కలిగిరి గోవిందరావు, అంబేద్కర్ ఆశయ పోరాట సమితి అధ్యక్షులు బాదురు ఎల్లయ్య, రైల్వే డెవలప్మెంట్ మెంబర్ అత్తులూరి నరేష్ కుమార్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీవారిని దర్శించుకున్న సినీ దర్శకుడు త్రివిక్రమ్



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారిని మాటల మాంత్రికుడు, ప్రముఖ సినీ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శించుకున్నారు. మంగళవారం ఉదయం విఐపీ విరామ సమయంలో సతీసమేతంగా స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.

# జనసేన సహకారం ఎన్నటికీ మరవలేదని

### - ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్
### - ఘనంగా సన్మానించిన జనసేన నాయకులు

**గూడూరు, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికల్లో జనసేన సహకారం ఎన్నటికీ మరవలేనిదని ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం జనసేన నియోజకవర్గ బాధ్యులు ఆధ్వర్యంలో ఎంఎఏని ఘనంగా సన్మానించారు. ఎంఎల్‌ఏ పాశిం మాట్లాడుతూ నా గెలుపు కోసం పనిచేసిన జనసేన నాయకులు, కార్యకర్తలకు అందరికీ పేరుపేరున అభినందనలు తెలియచేశారు. జనసేనపార్టీ రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి ఉమ్మడి నెల్లూరు జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షుడు తీగల చంద్రశేఖర్ రావు ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిధిలోని కోట, వాకాడు, చిట్టమూరు, గూడూరు రూరల్, చిట్టమూరు మండలాల జనసేన పార్టీ అధ్యక్షులు రౌతు శివ కుమార్, దామవరపు బాలసుబ్రమణ్యం, సోమిసెట్టి మనోజ్, పాలిచెర్ల భాస్కర్, క్రాంతి కుమార్‌లతో పాటుగా, పట్టణ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు ఇమ్రాన్ ఖాన్, కుందర్తి నాగార్జున, వంశీ, దార కుమార్‌లు గూడూరు జనసేన పార్టీ కార్యాలయం నుండి పాదయాత్రగా వెళ్లి గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ నివాసంకు వెళ్లి ఆయన్ను కలిసి అభినందనలు తెలిపి ఘనంగా సన్మానించారు. అనంతరం ఎంఎల్‌ఏ సునిల్ కుమార్ మాట్లాడుతూ జనసేనపార్టీ నాయకులు కార్యకర్తలు ఎన్నికల్లో కష్టించి పని చేశారని వారందరినీ గుర్తుపెట్టుకోవడంతో పాటుగా అభివృద్ధిలో భాగస్వామ్యం చేస్తామని తెలిపారు. అంతకు ముందుగా జనసేన పార్టీ కార్యాలయంలో జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్‌ను పలు మండలాల జనసేన నాయకులు శాలువాలతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో పీఓసీ మోహన్, జనసేన పార్టీ నాయకులు మహేష్, స్వరూప్, అక్బర్, కార్తీక్, మహేష్, భాస్కర్, ఓంకార్, వసంత్ కుమార్, సాయి, శేఖర్, ముత్తు, సందాని భాష, శశి, తిరుపాలు, మస్తాన్, రాము, వేణు, ఉప్పు సాయి, తిరుపాల్, శ్రీను, గోపాల్, శేఖర్, వెంకట్ అడ్వకేట్ సుమన్ తదితరులు పాల్గొన్నారు.



జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232

ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## శ్రీవారి సేవలో తెలంగాణ వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వర రావు



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారిని తెలంగాణ వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వర రావు దర్శించుకున్నారు. మంగళవారం ఉదయం విఐపీ విరామ సమయంలో కుటుంబ సమేతంగా స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల తెలంగాణ తుమ్మల నాగేశ్వర రావు మీడియాతో మాట్లాడుతూ సమృద్ధిగా వర్షాలు కురిసి, రైతులు సుఖఃసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. తిరుమలలో రాజకీయాలు మాట్లాడడం సమంజసం కాదన్నారు. ఇరు రాష్ట్రాలు పరస్పర సహకారంతో ముందుకు వెళ్లాలని ప్రార్థించినట్లు తెలిపారు.

## శ్రీశైల మల్లన్న సేవలో గురుజి ప్రతాప్ స్వామీజీ



రామచంద్రపురం, మేజర్ న్యూస్: శ్రీశైల మల్లన్న సేవలో ఏకవీర సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు పూజ్యశ్రీ ప్రతాప్ స్వామీజీ శ్రీ శైలం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లను పూజ్యశ్రీ ప్రతాప్ స్వామీజీ దర్శించుకున్నారు. ఆలయం వద్దకు విచ్చేసిన స్వామీజీకి దేవస్థానం అధికారులు స్వాగతం పలికారు. శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకున్న అనంతరం ఆలయంలోని ఆశీర్వచనం మండపంలో అర్చకులు, వేదపండితులు వేదాశీర్వచనం వల్లించి దేవస్థానం అధికారులు శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## సప్లమెంటరీ ఫలితాల్లో 100% ఉత్తీర్ణత సాధించిన ప్రభుత్వ జూనియర్ కళాశాల

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** ఇటీవల జరిగిన అడ్వాన్సుడ్ సప్లమెంటరీ ఫలితాల్లో చౌడేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల 100% ఉత్తీర్ణత సాధించిందని ప్రిన్సిపాల్ జయప్రకాష్ తెలిపారు పరీక్షలకు వివిధ గ్రూపుల నుంచి 27 మంది విద్యార్థులు హాజరుకాగా అందరూ ఉత్తీర్ణులయ్యారన్నారు వారందరినీ అధ్యాపకులు బాలాజీ సుబ్రమణ్యం యశోదమ్మ తదితరులు అభినందించారు. విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

## ముత్యాల పార్థసారథి జన్మదిన వేడుకలలో ప్రముఖులు



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి మాజీ మున్సిపల్ చైర్మన్, తెలుగుదేశం నాయకులు ముత్యాల పార్థసారథి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి తల్లి అయిన బొజ్జల బృందమ్మ ఆశీస్సులు తీసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే ఎస్సివి నాయుడు నివాసంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ ముత్యాల పార్థ సారధి సోదరుడు ముత్యాల వెంకట కృష్ణ, పట్టెం జగదీష్, నారాయణ యాదవ్, ఎం. గోపి, శివ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు భోజనం ప్లేట్లు వితరణ

**పుత్తూరు, మేజర్ న్యూస్:** మున్సిపల్ పరిధి ఏకాంబరకుప్పం మండలపరిషత్ ప్రాథమిక పాఠశాలలో దాత రజనీకాంత్ 200 మంది విద్యార్థులకు రూ.20 వేలు విలువచేసే భోజనం ప్లేట్లను వితరణగా అందించారు. మంగళవారం పాఠశాలకు వెళ్లిన ఆయన ప్రధానోపాధ్యాయులు విఎస్ హరిదాస్ సమక్షంలో ప్లేట్లను విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు మోహన్, మురళి, శ్రీకాంత్, పొన్నప్పన్, షణ్ముగం, నాగేంద్రన్, రవి తదితరులు పాల్గొన్నారు.

## కె.సి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో ఎన్టీఆర్ వైద్య సేవ అరోగ్య శ్రీ సేవలు ప్రారంభం.

**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం పట్టణంలోని కమతమూరు క్రాస్ లో ఉన్న కె.సి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ లో నూతనంగా ఎన్టీఆర్ వైద్య సేవ అరోగ్య శ్రీ సేవ మరియు ఈ.హెచ్.సి సేవలను ప్రారంభమైనట్లు కె.సి ఆస్పత్రి చైర్మన్ డాక్టర్ మంజునాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. కుప్పం నియోజకవర్గంలోని ప్రజలు ఈ సేవలను వినియోగించుకోవాలని ఆయన కోరారు. పేదలందరికీ ఆధునిక వైద్యం అందించాలనే ఉద్దేశ్యంతో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ఎన్టీఆర్ అరోగ్య శ్రీ పథకాన్ని తెచ్చారని ఈ సేవలను అతి తొందరలో కుప్పం కే.సీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో అందించటం జరుగుతుందని అందరూ ఈ సేవలను వినియోగించుకోవాలని డాక్టర్ మంజునాథ్, డాక్టర్ బాలాజీ, పి. ఆర్. ఓ శబరిష్ తదితరులు తెలిపారు.

## టిడిపి నాయకుడికి రమేష్ జన్మదిన వేడుకలు

**పలమనేరు మేజర్‌న్యూస్ :** పట్టణంలోని గుడియాత్తం రోడ్డుకు చెందిన టిడిపి నాయకుడు, మాజీ గంగమ్మ గుడి వైస్ చైర్మన్ రమేష్ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. వార్డులోని ప్రజలు స్నేహితులు శ్రేయోభిలాషులు అందరూజన్మదిన శుభాకాంక్షలు తెలిపి శాలువా కప్పి పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బలిజ సంఘం అధ్యక్షులు పిజెసి బాబు, గణేష్, సుదర్శన్ బాలాజీ, చంద్ర, భాస్కర్ యాదవ్ ,లోకేష్ శేఖర్, ఇర్ఫాన్మా, మురళి, వెంకటేష్, శేఖర్, బాల, శీనా, భాష,అనిల్,టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కుప్పంలో అన్న క్యాంటీన్ పునః ప్రారంభానికి చర్యలు చేపట్టండి : కలెక్టర్

**కుప్పం,మేజర్‌న్యూస్:** కుప్పం ఆర్అండ్‌బి అతిథి గృహంలో ఆధునీకరణ పనులను చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ ఆర్ అండ్‌బి అధికారులను ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టర్,ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్‌తో కలసి కుప్పం ఆర్ అండ్‌బి అతిథిగృహంను, పాత తహసిల్దార్ కార్యాలయం లో గల అన్నా క్యాంటీన్ పునః ప్రారంభానికి ను చేయవలసిన ఏర్పాట్లపై పరిశీలించి.. అనంతరం సంబంధిత అధికారులతో ఆర్ అండ్‌బి అతిథి గృహం నందు సమావేశమై అధికారులతో సమీక్షించి తగు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ మాట్లాడుతూ..కుప్పం ఆర్ అండ్‌బి అతిథి గృహం ను ఆధునీకరణ చేయడంలో భాగంగా కొత్త ఫర్నిచర్ ను ఏర్పాటు చేయాలని,దీని తో పాటు భవనం,మరియు ప్రహరీ గోడ ను పూర్తిగా పెయింటింగ్ చేయించాలని అతిథి గృహం చుట్టూ పరిసరాలను శుభ్రం చేయడం తో పాటు పచ్చదనాన్నిపెంపొందించాలన్నారు.అతిథి గృహం వద్ద గల రోడ్డులో డివైడర్లకు పెయింటింగ్ చేయాలని ఆదేశించారు.అనంతరం కుప్పం పాత తహసిల్దార్ కార్యాలయం లో అన్నా క్యాంటీన్ పునః ప్రారంభానికి చేపట్టాల్సిన చర్యలపై ఇంజనీరింగ్ అధికారులకు తగు



సూచనలు జారీ చేశారు.క్యాంటీన్ ను పూర్తి స్థాయిలో నిర్వహణకు అవసరమైన అన్ని పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు.ఈ సమీక్ష కార్యక్రమంలో ఆర్ అండ్‌బి ఎస్ఈ ఉమా మహేశ్వర్ రెడ్డి,కుప్పం ఆర్డీఓ శ్రీనివాసులు, ఆర్ అండ్‌బి ఈఈ స్టాల్లి జోన్, రెస్కో ఎం డి ప్రభాకర్, డి.ఎస్.పి శ్రీనాథ్ మున్సిపల్ కమిషనర్ నాగేశ్వరరావు, తాసిల్దార్ హరికుమార్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## బడి ఈడు పిల్లలను చేర్పించడండి

**- మండల విద్యాశాఖ అధికారులు**



**కార్వేటి నగరం, మేజర్ న్యూస్:** బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పిం చాలని మండల విద్యాశాఖ అధికారులు విజయ్ కుమార్ మనోజ్ కుమార్ అన్నారు. మండలంలోని మండల విద్యాశాఖ ఆధ్వర్యం లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మండల అభివృద్ధి అధికారి లోకనాథ్ నాయుడు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావే శంలో ఆయన మాట్లాడుతూ నేను బడికి పోతా ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకా రం బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠ శాలలో చేర్పించే కార్యక్రమం. మొదటగా మండల స్థాయిలో కమిటీని ఏర్పాటు చేసు కొని నేను బడికి పోతా అనే కార్యక్రమాన్ని ఆ కమిటీకి సంబంధించిన వారందరూ సమగ్రంగా చర్చించుకుంటూ వాటిని అమలు దిశగా సచివాలయ సిబ్బందికి తగు సూచనలు చేయడం జరిగింది. అనంతరం మండల విద్యాశాఖ అధికారి విజయకుమార్ గారు మాట్లాడుతూ ప్రభుత్వం వారు నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం మండలంలోని గ్రామ ఆవాస ప్రాంతాలలో గల బడీలు పిల్లలు అందరిని పాఠశాలలో నమోదు చేయాలని సూచన చేయడం జరిగింది.బడి ఈడు పిల్లలందరూ కూడా పాఠశాలలో నమోదు చేయాలని విషయాన్ని స్పష్టంగా తెలియజేయడం జరిగింది మండల విద్యాశాఖ అధికారి మనోజ్ కుమార్ మాట్లాడుతూ ఆరు సంవత్సరాల నుండి 14 సంవత్సరాల విద్యార్థులందరూ పాఠశాలలో తప్పక నమోదు కావాలని తెలిపారు. ప్రతి గ్రామ సచివాలయంలోని సిబ్బంది తమ పరిధిలోని గుర్తించి వారిని పాఠశాల నమోదు చేసే కార్యక్రమాన్ని తప్పక చేపట్టాలని తెలిపారు. తాసిల్దార్ పుష్ప కుమారి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి నీ ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలల్లో తప్పకుండా నమోదు చేయాల్సిన బాధ్యత తీసుకోవాలని తెలిపారు. గ్రామ సచివాలయంలోని సిబ్బంది ప్రతి ఒక్కరు కూడా ప్రభుత్వం వారు విదేశీ చిన్న షెడ్యూల్ ప్రకారం వారి వారి పరిధిలో ని పాఠశాలల్లో నమోదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజాసేవే పరమార్థం - యల్లంపాటి కోటేశ్వరబాబు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ప్రజాసేవే తన పరమార్థమని ప్రముఖ సంఘ సేవకులు యల్లంపాటి కోటేశ్వరబాబు చెప్పారు. శ్రీకాళహస్తి ముళ్లపూడి గిరిజన కాలనీలో మంగళవారం ఆయన సుమారు 20 మంది గిరిజన విద్యార్థులకు విద్యా సమాగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కోటేశ్వరబాబు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద గిరిజన విద్యార్థులకు తనవంతు సహకారం అందివ్వాలనే ఆశయంతో ఈ సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టానన్నారు. విద్యతోనే పేదరికం దూరం అవుతుందన్నారు. శ్రీకాళహస్తి పట్టణం భరద్వాజ గిరిజన కాలనీ, జయరామరావువీధిలో గల గిరిజనకాలనీ, చెంచులక్ష్మీ గిరిజన కాలనీల్లో సుమారు వందమందికి పైగా విద్యార్థులకు విద్యా సామాగ్రి అందించినట్లు యల్లంపాటి కోటేశ్వర బాబు ఈ సందర్భంగా గుర్తు చేశారు. పేద విద్యార్థులకు సేవ చేయ డంలో ఉన్న సంతృప్తి ఎందులో ఉండదన్నారు. విద్యార్థులు బాగా



**విద్యార్థులకు విద్యా సమాగ్రి పంపిణీ చేస్తున్న కోటేశ్వర బాబు**

చదువుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆయన కోరుకున్నారు. పేద విద్యార్థుల చదువుకు భవిష్యత్తులో కూడా తనవంతు సహకారం అందిస్తానని కోటేశ్వరబాబు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలల పై చర్యలు తీసుకోవాలి

**సూళ్లూరుపేట మేజర్‌న్యూస్:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఎబివిపి సూళ్లూరుపేట శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎంఈఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా



ఎబివిపి తిరుపతి జిల్లా కన్వీనర్ సన్నీ మాట్లాడుతూ కార్పొరేట్ అలాగే ప్రైవేట్ పాఠశాలల్లో అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్న విద్యాశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని వారు అన్నారు. అంతేకాకుండా గవర్నమెంట్ జీవోను తుంగలోకి తొక్కుతూ పాఠశాలలో అక్రమంగా పుస్తకాలు అమ్ముతున్న ఈ విద్యాశాఖ అధికారులు చోద్యం చూడడం ఎంతవరకు సబబని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా ఈ అధికారులు మొద్దు నిద్ర మేల్కొని అధిక ఫీజులు వసూలు చేస్తున్న అలాగే అక్రమంగా పుస్తకాలు అమ్ముతున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేనియెడల ఉద్యమం తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకటేష్, నగర కార్యదర్శి రాకేష్, మహేష్, దేవా చందు తదితరులు పాల్గొన్నారు.